వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 21, మార్చి 2024 | 16 పేజీలు



## తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్...
# ప్రమాణ స్వీకారం


పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం

16లో.

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధా కృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో హైకోర్టు సీజే ఆలోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఇటీవల తమిళసై సౌందర రాజన్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో, ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధకృష్ణన్‌కు తెలంగాణ బాధ్యతను



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ సా॥ 06 : 33

సహర్ ఉ॥ 05 : 05



'వార్త' కథనానికి స్పందన

'వర్ణం' తో..

16 పేజీలో

# ప్రజల బాధలు వర్ణనాతీతం


### అక్రమ కట్టడంపై ప్రజాసంఘాల ఆగ్రహం

వరంగల్, ప్రభాతవార్త :

నిత్యం వేలాది మంది తిరిగే వరంగల్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ మాల్ నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు వర్ణానాతీతం. ఈ క్రమంలో వర్ణం షాపింగ్ మాల్ అక్రమ కట్టడంపై బుధవారం 'వార్త' పత్రిక జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురించిన వర్ణం..ఇదేమి విచిత్రం అనే కథనం తీవ్ర చర్చనీయంశంగా మారింది. నాలుగు జంక్షన్ మధ్యలో అక్రమ నిర్మాణం చేసి షాపింగ్‌మాల్ నిర్మించారు. అనుమతి పొందే సమయంలో ఇచ్చిన భవన నమూనాలకు.. చేపట్టిన నిర్మాణాలకు పొంతన కుదరడం లేదు. నిబంధనలు మేరకు సెట్‌బ్యాక్‌లు పాటించడం లేదు. రోడ్డు, డ్రైయినేజీలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వాహనాలు నిలపడానికి స్థలం లేక రహదారులే పార్కింగ్ అడ్డాగా మారుతున్నాయి. ఇక్కడ ఉండే ప్రజలు పడుతున్న బాధలపై కథనం ప్రచురించడంతో పలు సంఘాలు వరంగల్ బల్దియా అధికారులపై

2 లో..

# అదే.... తర్జన..భర్జన



2 లో..

వరంగల్, ప్రభాతవార్త :

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థి ప్రకటనపై అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతుంది. ఆ పార్టీల తరఫున ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థి ఎవరో ఇప్పటికీ స్పష్టత లేకపోయింది. ఇప్పటికీ అది నాయకత్వం అభ్యర్థుల ఎంపికలో తర్జనభర్జన పడుతున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిని కడియం కావ్యను ప్రకటించారు. దీంతో ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఎం అభ్యర్థిలో ఎవరికి కేటాయిస్తుందని అయోమయం నెలకొందని చెప్పవచ్చు.

**అశావహుల ఎదురుచూపులు..**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు ప్రక్రియను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించారు. మిగతా కాంగ్రెస్, బీజేపీ జాబితా విడుదల చేయనుండడంతో వరంగల్ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఈ రెండు పార్టీలు సమఉజ్జీల కోసం వేట కొనసాగిస్తున్నారు. అలాగే బీజేపీ నుంచి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ లైన్‌క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఈ సీటు కోసం మాజీ డీజీపీ కృష్ణప్రసాద్ కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**'హస్తం' ఎవరికో..**

వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం 64 మంది

- వరంగల్ ఎంపీ అభ్యర్థులు ఎవరు?
- నేటికి అభ్యర్థి వేటలో కాంగ్రెస్
- ఇప్పటికీ అయోమయంలో బీజేపీ
- ఆశావహుల్లో టెన్షన్..టెన్షన్
- ముందే ప్రకటించిన బీఆర్ఎస్
- సమఉజ్జీల కోసం వేట..

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుతో రెండు నెలల్లో నీరందివ్వాలి..

16 పేజీలో



-జయశంకర్ భూపాలపల్లి జిల్లాకలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

చిన్న కాళేశ్వరం స్టేజ్ 2 పంప్ హౌస్ మరమ్మత్తు పనులను రెండు నెలల్లో పుర్తిచేసి వానాకాలం పంటకు సాగునీరు అందివ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కాటారం మండలం, గారేపల్లి వద్ద రెండవ దశ పంప్ హౌస్ వద్ద బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులకు సాగు నీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో






9 పేజీలో

# ప్రతీ ఓటరు ఓటు హక్కును.. వినియోగించుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. వరంగల్ నగరంలోని ఫాదర్ కొలంబో మెడికల్ కళశాలలో స్వీప్ -2024ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, ఇప్పటికే ఓటుహక్కుపొందిన ప్రతీ ఒక్కరు ఓటును హక్కుగా వినియోగించుకోవాలన్నారు. 18ఏళ్ల నిండిన వారు విధిగా ఎపిక్ కార్డుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 13వ తేదీన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో

2 లో..




నిరీక్షిస్తున్న అర్హులు

# గ్యారంటీలు సరే..!

### నిరుద్యోగ భృతి- వృద్ధాప్యం పింఛన్ల మాటేమిటీ?

ప్రభాతవార్త-పరకాల:

ఆరు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరు ద్యోగ భృతి,వృద్ధాప్య పింఛన్‌లపై దృష్టించే క్రమంలోనే ఆటంకం ఏర్పడింది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు ప్రకటనతో ఆ పథకాలకు అడ్డుకట్ట వేసినట్లయింది. వయోపరిమితి దాటిన నిరుద్యోగులకు రూ.4వేల పింఛన్‌ను ఇస్తామన్నారు.ఈ ప్రకటనను ప్రియాంక గాంధీ చెప్పడం గమనార్హాం.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన కాలంలోనే 57 సంవత్సరాలు

2 లో..

# అదే తర్జన..భర్జన

**మొదటి పేజీ తరువాయి :**

దరఖాస్తు చేసుకోగా అభ్యర్థి ఎంపిక ప్రక్రియ చాలా తీవ్రతరమవుతోంది. కాగా, గత రెండు రోజుల్లో అధిష్ఠానంలోని కొందరు లీకులు ఇస్తున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ టికెట్ ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇతడు సీఎం రేవంత్‌రెడ్డి క్లాస్‌మెట్ కావడంతో పాటు రెండు సార్లు బీఆర్ఎస్ ఎంపీగా గెలవడంతో అతడికే మెండుగా అవకాశాలు ఇన్నాయని లీకులు ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత,టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పేరు దాదాపు ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వినవస్తున్నాయి. వీరిద్దరు సీఎంతో మంచి సంబంధాలు ఉన్నాయి. కాగా, వరంగల్ పార్ల మెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావిస్తోంది. మంచి ఊపి మీద ఉన్న కాంగ్రెస్ అన్ని అంశాలు, సామాజిక సమీకరణాలు భేరీజు వేసుకుని అభ్యర్థి ప్రకటనలో ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఈ ఉత్కంఠతకు తెర బుధవారం పడనుందని తెలుస్తోంది. హస్తం టికెట్ ఎవరిని వరిస్తోందో చూడాలి.

# గ్యారంటీలు సరే...!

**మొదటి పేజీ తరువాయి :**

రూ.4వేల పింఛన్‌ను ఇస్తామ న్నారు. ఈ ప్రకటనను ప్రియాంక గాంధీ చెప్పడం గమనార్హం. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన కాలంలోనే 57 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ ఇస్తామంటే నిరుద్యోగులు సైతం వృద్ధాప్య పింఛన్, నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తులు సమర్పించారు.అయినా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలలోనూ వృద్ధాప్య పింఛన్‌ను అమలు చేస్తామని అన్నారు. అయినా ఎన్నికల సమయంలో ప్రకటించిన గ్యారంరెటీల అమలులో వాటి మాట ఊసే లేకపోవడం పట్ల నిరుద్యోగులు,వృద్ధాప్య పింఛన్ దారుల నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# యదేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

## -షెడ్ల నిర్మాణాలతో వ్యాపారాలు

**ప్రభాతవార్త-పరకాల:**

అసలే అంతంత మాత్రానా ఉండే రోడ్లు..ఆపై ఫుట్ పాత్‌ల ఆక్రమణతో తరచూ ట్రాఫిక్ సమస్యలతో పాటు పాదాచారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పరకాల పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్నాయి.దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.ప్రధాన రహదారులకు ఇరువైపుల ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగించడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.బస్టాండ్ సెంటర్,జయా థియేటర్ రోడ్డు, వెల్లంపల్లి, హుజూరాబాద్ రోడ్డు ప్రాంతాల్లో దర్జాగా ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఫుట్‌పాత్ స్థలాల్లో తత్కాలికంగా చిరువ్యాపారాలను ప్రారంభిస్తూ ఏకంగా బందోబస్తు షెడ్లు ఏర్పాటు చేసుకుని వ్యాపార కేంద్రాలను కొనసాగిస్తున్నారు.దీంతో రోడ్లు కుదించుకు పోయి తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.ఉదయం,సాయంత్రం వేళల్లో రోడ్లపై ట్రాఫిక్ కిక్కిరిసిపోతుంది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై పక్కగా షెడ్లు వెలుస్తున్నాయి.స్థానిక ప్రజాప్రతినిధులు అండదండలతోనే ఫుట్‌పాత్ వ్యాపారులను ఏర్పాటు చేసుకుంటున్న అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్‌పాత్ వ్యాపారాల కట్టడికి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.







# కేయూ ఎస్సీ ఎస్టీ సెల్ నూతన సంచాలకులుగా డా.టి.రాజమణి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 20 ప్రభాతవార్త :**




కేయూ ఎస్సీ,ఎస్టీ సెల్ నూతన సంచాలకులుగా కెమిస్ట్రి విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ టి.రాజమణి ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ రాజమణి ప్రస్తుత సంచాలకులు డాక్టర్ కె.సదాశివ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ రాజమణి 2013వ సంవత్సరంలో కెమిస్ట్రి విభాగంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. డాక్టర్ రాజమణి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కెమిస్ట్రి విభాగ ఇన్‌చార్జిగా కూడా పనిచేశారు. 12పైగా జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్రాలు సమర్పించారు. రెండుపుస్తకాలకు సంపాదకీయం వహించారు. తెలంగాణ మహిళా సభ వ్యవస్థాపక వైస్ ప్రెసిడెంట్‌గా, ఇండియన్ గ్రైనకాలజీ సొసైటీ జీవిత కాల మెంబర్‌గా, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జీవిత కాల మెంబర్‌గా కూడా ఉన్నారు. డాక్టర్ సెల్ సంచాలకులతోపాటు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోచింగ్ సెంటర్, సమన్వయ అధికారిగా కూడా వ్యవహరిస్తారని ఆచార్య మల్లారెడ్డి ఉత్తర్వులో పేర్కొన్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజమణిని అభినందించారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**వరంగల్ కలెక్టరేట్, మార్చి 20 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్‌లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో విజువల్ మీడియోలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తరువాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈసందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్‌మీడియాలో వచ్చేపోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీపీఆర్వో ఆయుబ్ అలీ, అదనపు పీఆర్వో ఓ.ప్రేమలత, ఎలక్షన్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, ఎంసీఎంసీ సభ్యులు శ్రీధర్, మెందు రవీందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అనుమతి లేని నగదు పట్టివేత

**పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:**

సరైన ఆధాలు లేకుండా నగదును తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం మండల పరిధిలోని ధూపాడ్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,పానుగోడు గ్రామస్తులు ఆటోలో మోతే వెళ్లి వస్తుండగా,వారిని తనిఖీ చేయగా వారి వద్ద 94,200 రూపాయలు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ఎలక్షన్‌కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేకుండా 50 వేల రూపాయలకు మించి అధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్లకూడదని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటా మన్నారు.లు కాట్ల వెంకన్న,మామిడి లింగయ్య,యర్రగాని నారాయణ, ఉయ్యాల మల్సూరు, యర్రగాని శ్రీను, పాండయ్య, యర్రగాని ఉపేందర్, లింగయ్య,సురభి సైదులు, ఎరుకల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రేపు మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

**మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22న జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహాలాబూతుల్‌లు బుధవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన హైకీ, 24/7 ఎఐ కంపెనీల ఆధ్వర్యంలో జరిగే ప్రాంగణ నియామకాలకు బిటెక్, డిగ్రీపూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్: 8520959390ను సంప్రదించాలన్నారు.

# శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:**



శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పీ రవి అన్నారు. బుధవారం సమస్యాత్మక గ్రామాలైన ఆత్మకూరు(ఎస్), గట్టికల్, నెమ్మికల్ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.అనంతరం ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిదంగా సహకరించాలన్నారు.వాట్సప్,ఫేస్‌బుక్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తగా ఉండాలన్నారు. అభ్యంతరకర,అశ్లీలమైన,ఇతరుల మనోభావాలను కించపరిచేవిదంగా పోస్టులు చేసిన సభ్యుడితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్,సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరనున్న మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, పిఏసిఎస్ డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్ తన అనుచర వర్గంతో మూడు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు.

# దేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఇరువర్గాల రగడ

## ఫెక్సీ, ఫర్నీచర్ ధ్వంసం

దేవరుప్పుల, మార్చి20 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం కాంగ్రెస్‌పార్టీ నూతన మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములును మంగళవారం నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి పెద్దికృష్ణమూర్తి స్థానంలో నియమించగా బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీరాములు వర్గీయులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డికి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా అదే సమయంలో పెద్దికృష్ణమూర్తి వర్గీయులు అక్కడికి పెద్దఎత్తున చేరుకొని పెద్దికృష్ణమూర్తి గౌడ్‌ను మండలపార్టీ అధ్యక్షుని పదవి నుంచి ఎలా తొలగించి సమాచారం లేకుండా ప్రెస్‌మీట్ పెడతారని కృష్ణమూర్తి గౌడ్ వర్గీయులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల కాంగ్రెస్‌పార్టీ నాయకుల మధ్య వాగ్వాదం తారాస్థాయికి చేరుకోవడంతో పార్టీ కార్యాలయంలోని ఫ్లెక్సీలను చించివేసి బెంచీలను బయటకు వేశారు. ఈవిషయం తెలుసుకున్న దేవరుప్పుల ఎస్ఐ చెన్నకేశవులు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాల కాంగ్రెస్ నాయకులకు నచ్చచెప్పి వారిని అక్కడినుంచి పంపించి వేశారు.

## ఆర్‌టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

జనగామ టౌన్, మార్చి20 ప్రభాతవార్త :

ఆర్‌టీసీ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని భరోసా సెంటర్ దగ్గరలో జరిగింది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల మేరకు .. నాగారం గ్రామానికి చెందిన గోనెల లక్ష్మీ (43) బుధవారం ఉదయం కూరగాయలు అమ్ముకునేందుకు జనగామకు వచ్చి జనగామ భరోసా సెంటర్ దగ్గరలోగల యూటర్న్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో జనగామ నుంచి ఉప్పల్‌కు వెళ్లుతున్న హన్మకొండ డిపోకు చెందిన ఏపీ20 జడ్0108నంబరుగల టీఎస్‌ఆర్‌టీసీ బస్సు ఢీకొంది. ఈసంఘటనలో లక్ష్మీ తీవ్రంగా గాయపడగా స్థానికులు జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రాథమికంగా పరీక్షించి మెరుగైన చికిత్స నిర్వహించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. ఈవిషయమై గోనెల లక్ష్మీ భర్త గోనెల ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, మృతురాలుకు కుమార్తె భార్గవి, కుమారుడు భరత్ ఉన్నారు.



## మొక్కలను శ్రద్దతో పెంచాలి

ఆత్మకూరు,మర్చి ప్రభాతవార్త

నర్సరీలో మొక్కలను శ్రద్ధతో పెంచాలని ట్రైనింగ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని పేచికల పేట,కామారం,తిరుమరలగిరి,గూడెప్పాడ్ గ్రామంల్లో నిర్వహిస్తున్న నర్సరీని శ్రద్ధ శుక్ల పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ పనులు పై అధికారులను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్బంగా శ్రద్ధ శుక్ల మాట్లాడూతూ వేసవి కాలం కావడంతో మొక్కలకు సవృద్ధిగా నీరు అందించాలని మొక్కల ఎదుగుదల గమనించాలని,ఉపాధి హామీ పనుల్లో ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేయాలని,పని కోరినవారికి తప్పక పని కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,నాగపద్మ,ఆత్మకూరు ఎంపీ డివో,శ్రీ పాల్గొన్నారు.;;ఘనంగా



స్వయం పరిపాలన దినోత్సవం

## విద్యార్ధులే ఉపాధ్యాయులై

ఆత్మకూరు,మర్చి ప్రభాతవార్త

విద్యార్ధులే ఉపాధ్యాయులై తోటి విద్యార్ధులకు పాఠాలు చెప్పి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.బుధవారం మండలంలోని తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్ధిని విద్యార్దులు ఉపాధ్యాయులు వ్యవహరించి తోటి విధ్యార్ధులకు పాఠ్యాంశాలను భోదించారు.ప్రధాన ఉపాధ్యాయులుగా పి,తేజ,తెలుగు ఉపాధ్యాయులుగా శ్రీహని,సైన్స్ ఉపాధ్యాయులుగా అక్షయ,గణితశాస్త్రం ఉపాధ్యాయులుగా మనికఠ, ఇంగ్లిష్,ఉపాధా ్యయులుగా కూమార్ పాఠాలు చెప్పారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిచారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,రోజారాణి.రిజవాన,అంగన్‌వ్వాడి టిచర్ పద్మ తదిరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: ఏఐవైఎఫ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. మోటకొడూర్ మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మండల కమిటీ బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం మాట్లాడుతూ.. భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్పూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన బాధ్యత సాలకులదేనని ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుక్ దేవ్‌ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అద్యక్షులుగా భీరకాయల మధు, ప్రధాన కార్యదర్శిగా బొలగాని అశోక్, మండల ఉపాధ్యక్షులుగా మారబోయిన దేవరాజు, హాజీ మస్తాన్, సహాయ కార్యదర్శిగా గట్టికొప్పుల శ్రీధర్, దామరి నర్సింహ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహ్మద్ నహీమ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, జిబిలీకపల్లి పాండు, పిట్టల కర్ణాకర్, రేగు పాండు, బీరకాయల పరిశురాం, కట్కూరి దయాకర్, మారబోయిన నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి

మంగపేట మార్చి20, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని బిక్షంపేట గ్రామపంచాయితీ పరిధిలోని జబ్బోనిగూడెం పరిదిలో నుండి మట్టిని తరలిస్తున్న క్రమంలో మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నర్సింహసాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాల్వలో బోల్లా పడింది దీనితో ట్రాక్ట్ డ్రైవర్ ఎండీ.యాఖూబ్‌పాషా ట్రాక్ట్ క్రింద ఇరుకు పోయి అక్కడిక్కడే మృతి చెందారు. ఈవిషయాన్ని తెలుసుకున్న మంగపేట ఎస్ఐ రవికుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో ట్రాక్టర్ క్రింద ఉన్న డ్రైవర్ యాఖూబ్ పాషా(40)ను అక్కడి వారి సహాయంతో బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## తనిఖీలు షూరు

ఆత్మకూరు,మర్చి ప్రభాతవార్త



లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని కాటాక్షపూర్ గ్రామం వద్ద ఆత్మకూరు పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి సిఐ క్రాంతికూమార్ ఆధ్వర్యంలో తనిఖిలు నిర్వహించారు.ఈ తనిఖిల్లో ఏస్సై రాజేష్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త

లారీ ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..గూడూరు గ్రామంలో దేవాలయ విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొనేందుకు ఓ వృదు ్ధరాలి నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు దాటుతుండగా గుంటూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలో త్రాగునీటి స మస్య రాకుండా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బు ధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కారా ్యలయంలో తాగునీటి స మస్యపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మా ట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో రాబోవు వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా వ ఖందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి తాగునీటి సమస్య లేదని అన్నారు. రాబోవు కాలంలో స మస్య వస్తే ఎదుర్కోవడానికి సిద ్ధంగా ఉండాలని అన్నారు. నాయక్, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

It is to inform you to the General Public at large that My Client Sri Macha Suresh S/o. Laxmaiah, R/o. H.No.16-71/1/C, Prathibanagar, Thorrur Village & Mandal, Mahabubabad District is the owner and possessor of the Open Plot in Survey No. 45, admeasuring 338.88 Sq. Yds, or 283.34 Sq. Mtrs, Situated at Thorruru Village & Mandal, Mahabubabad District. One of the link document of the above said property i.e., Original Registered Document No.3364/2006, dated 02-11-2006 on the file of the SRO, Mahabubabad was lost while he was procedingfrom Samatha Degree College, Torrur to Bus Stand Torrur by bike and thereafter my client also given complaint to Thorrur Police Station and accordingly the police were also issued Non Traceable Certificate to that effect. But my client by oversight did not given any publication in respect of the lost of above said Original Document. My client appeal to the public that if anybody found the above said Original Document handed over the same to my client's address or at my office. If anybody is claiming the above said property approach my client or at my office with all the concerned documents within 7 days from the date of this publication.

CHANDRA SEKHAR SUNKU
ADVOCATE
H.NO.83-191/136 (188/C),
VENGAL RAO NAGAR COLONY,
HYDERABAD - 500 038
PH No. 9247408839

# కమనీయం లక్ష్మీనరసింహుడి కళ్యాణం

రేగొండ, మార్చి 20, ప్రభాతవార్త

భక్తులు కోరిన కోరికలు తీర్చే లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం బుధవారం కనుల పండువగా జరిగింది. రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రతి ఏటా పాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం పూజారులు ప్రత్యేక పూజలతో స్వామివారికి ధ్వజారోహణం, గరుడముద్దను నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దిన మండపంలో



స్వామివారి కళ్యాణాన్ని పండితులు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా జరిపించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ముల్కనూరు భిక్షపతి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, ఆలయ అర్చకులు బుచ్చమ్మ ఆచార్యులు, శ్రీ నారాచార్యులు, ధర్మకర్తలు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.

## ప్రభుత్వం ఇచ్చే నామినేట్ పోస్టుల్లో బలహీన వర్గాలకు చోటు లేదా..?

**-కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ బలహీన వర్గాల బీసీ బిడ్డ భాస్కర్ వెంకటరమణకు ఇవ్వాలి**

**-జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య**

మల్హర్‌రావు, మార్చి 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలానికి చెందిన భాస్కర వెంకటరమణ తండ్రి కృష్ణమూర్తి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు గారి నుండి ఇప్పుడు మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు నాయకత్వంలో కూడా కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చే విధంగా కృషి చేశారని, వారి నాయకత్వంలో పని చేశారని అన్నారు. పార్టీ అధికారం లేనప్పుడు కూడా పార్టీ పటిష్టతకు కట్టుబడ్డారని, రమణ తండ్రి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారని అన్నారు. రమణ తండ్రి కృష్ణమూర్తి, రమణ నిత్యం జీవితకాలం కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని అన్నారు. యూత్ పరంగా రమణ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ లో చురుగ్గా పాత్ర పోషించారని అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారము కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగల కార్యకర్తగా పని చేశారని అలాంటి వ్యక్తికి కాళేశ్వరం ఆలయ చైర్మన్ పదవిని అప్పగించాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రమణ కి చైర్మన్ ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## శుభకార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కవిత

గార్ల, మార్చి20 ప్రభాతవార్త:

మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ గ్యామాతండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టి నాయకులు, శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్(గిరి) దంపతుల కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు, పార్టిజిల్లా అద్యక్షురాలు మాళోత్ కవిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమే బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. ఈకార్యక్రమంలో భూక్య బుజ్జి, శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బాణోత్ అమర్చంద్, పార్టి మండల ఉపాద్యక్షులు బుడిగ మురళి, రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, టౌన్ అద్యక్షులు గాజుల గణేష్, తదితరులున్నారు.



## రైతులకు రుణాలు అందివ్వడంతో పాలకవర్గం విఫలం

చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త



అర్హులైన రైతులకు రుణాలు అందించడంలో సొసైటి పాలకవర్గం విఫలమైందని సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. ఈ మేరకు బుదవారం సొసైటి సీఈవో రవికి ఇందుకు సంబందించిన వినతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో రూ.8కోట్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికి రైతులకు ఇవ్వడం లేదన్నారు. కొత్త సభ్యులైన రైతులు రుణాల కోసం ఎదురుచూస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇట్టినిధులను మార్కెట్ విలువ కంటే అధనంగా కొనుగోలు చేసి గోదాంను నిర్మించేందుకు యత్నిస్తున్నారన్నారు. అంతేగాక దీనిపై డీసీవోతో వివరణ అడుగగా ఆశ్చర్యపోయారన్నారు. తీర్మాణం లేకుండా అనుమతి లేకుండా ఇలా చేయడం తప్పిదమే అన్నారన్నారు. అలాగే ఈ నెల 26న జరిగే సాదారణ మహాసభ కంటే ముందుగానే తీర్మాణాలు రూపొందించి రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో రైతులను కలిసి నిరవదిక దీక్ష చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కేశెట్టి రాజు, ఇరుపుల శ్రీను, జట్ట వెంకటేశ్వర్లు, భూక్య భద్రు, సిరుపూరి నగేష్, సముద్రాల బిక్షపతి, వాసుదేవ్, రాదారపు యాకాంబ్రం, వల్లాజి శ్రీను, వంగపల్లి రాజు, హింగ్ల సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులు వందశాతం పూర్తి చేయాలి

దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త



గ్రామంలో ఇంటి, నల్లా పన్నులు వంద శాతం వసూలు అయ్యేలా చేయాలని ఎంపిడివో డా. అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వన నర్సరీల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ప్రతి వన నర్సరీలో మొక్కలను బాగా పెంచాలన్నారు. గ్రామస్థాయిలో పారీశుద్ద్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డ్రైనేజి కాల్వలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చేయాలన్నారు. వేసవిలో గ్రామాల్లో మంచినీటి సరఫరా సమర్ధవంతంగా అయ్యేలా చేయాలన్నారు. ఉపాధిహామి పథకం పనుల కూలీల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. పీడీఎల్ పంచాయతీ అభివృద్ధి సూచికకు సంబందించిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, వైనాల రాజు, పంచగిరి శివ, వాణి, సునీత, స్రవంతి, ఎస్‌కే.యాస్మిన్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ

రేగొండ, మార్చి 20, ప్రభాతవార్త



గోరికొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీలత, పలువురు అబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా రైతు మృతి

**-ఒక్కసారి కుప్పకూలిన రైతు..**

**-గుండెపోటుగా అనుమానం..!**

మల్హర్‌రావు, మార్చి 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం మేనంపల్లి కు చెందిన మేనం శ్రీనివాస్(55) అనే రైతు బుధవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయారని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా అప్పటివరకు తమతోనే ఉన్న వ్యక్తి ఒక్కసారిగా క్షణాల్లో ప్రాణం పోయి విగత జీవిగా మారడాన్ని చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

## రైతులను, ప్రజలను మోసం చేస్తున్న బిజెపిని ప్రజలు నమ్మరు

**-మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్**

పరకాల, మార్చి 20, ప్రభాతవార్త



కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్ ధరలు 20 రూపాయలు పెంచి రెండు రూపాయలు తగ్గించి దేశ ప్రజలను రైతులను మోసం చేస్తుందని, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మమ్మద్ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ముందు రిజిస్ట్రేషన్ చేసిన భూములకు పీఎం కిసాన్ సన్మాని యోజన 2000 రూపాయలు ఇస్తూ మిగతా రైతులకు మోసం చేస్తుందని కార్పొరేట్ కంపెనీలకు రుణాలను మాఫీ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి కుల మతాల మధ్య చిచ్చు పెట్టి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని వారు తీవ్రంగా మండిపడ్డారు. బిజెపి పార్టని దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఆకాశవాణిలో 'కవితా ఓ కవితా'

ప్రభాతవార్త/ప్రతినిధి-హన్మకొండ:

ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకొని 'కవితా ఓ కవితా' అన్న శీర్షికను ఆకాశవాణి వరంగల్ కేంద్రం గురువారం ఉదయం 7.15 నిమిషాలకు కవి సమ్మేళన ప్రసారం చేయనుందని ఆకాశవాణి వరంగల్ కార్యక్రమ అధికారి ఇల్లెందుల రవికుమార్ తెలియజేశారు. ఆకాశవాణి వరంగల్ కేంద్ర ప్రాంగణంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో శ్రీవల్లంపట్ల నాగేశ్వరరావు, డా.జరీనాబేగం, చేపూరి శ్రీరామారావు, డాక్టర్ మంతెన శంకర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, రమేశ్వరరాజు, శ్రీబిల్లా మహేందర్, వనపర్తి పద్మావతి, హాజీ నూరానీల రచనలు ముందుగా రికార్డు చేశామని రవికుమార్ తెలియజేశారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ప్రసారం చేస్తున్న ఈ కవి సమ్మేళనంలో గేయాలు, పద్యాలు, వచన కవితలు,మినీ కవితలు, మణిపూసలు, ఇలా అన్ని ప్రక్రియలకు ప్రాధాన్యం ఇచ్చామని రవికుమార్ పేర్కొన్నారు. కేవలం గత నెల రోజుల కాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలకి రూపకల్పన చేసి ప్రసారం చేసామని కిసాన్ దినోత్సవం ఘనంగా నిర్వహించి 14 మంది రైతు సోదరులను సంత్కరించామని, మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని ఎనిమిది రోజుల పాటు వైవిధ్య భరితమైన కార్యక్రమాలను ప్రసారం చేశామన్నారు.






## బల్దియా అధికారుల వింత పోకడ

**-న్యాయం చేయాలంటూ బాధితుడి ఆందోళన**

ప్రభాతవార్త/ప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ వివేకనంద కాలనీ 100 ఫీట్ల రోడ్డులో, నాలుగు యేండ్ల కిందట బాధితుడు ఇంటి నెంబర్, బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నాడు. పది రోజుల క్రితం బల్దియా అధికారులు 15 రోజుల గడువు ఇస్తూ నోటీసులు పంపారు. దానికి బాధితుడు తన న్యాయవాది ద్వారా అప్పియల్ చేసుకున్నాడు. ఇంకా మూడు రోజులు గడువు ఉన్నా కూడా కావాలని ఓ అధికారి ఈ రోజు ఉదయం కూల్చి వేయాలని ప్రయత్నిస్తున్నట్లు బాధితుడు తెలిపారు. ఇరువైపుల జాగ పత్రాలు చూసి తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ కార్పోరేషన్, మార్చి 20 (ప్రభాతవార్త) :



పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. పన్ను వసూళ్ల పురోగతిపై ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. 2023-24ఆర్థిక సంవత్సరం లక్ష్యం రూ.97.66కోట్లు కాగా, ఇప్పటివరకు 60శాతంతో రూ.63.96కోట్ల పన్నుల సేకరణ జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆర్ఐల వారీగా వసూళ్ల పురోగతిని పరిశీలించిన కమిషనర్ వసూళ్లపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లకు కేవలం పదిరోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని, 95శాతం పన్ను వసూళ్ల లక్ష్యంగా ఆర్ఐలు, బిల్కలెక్టర్లు అంకితభావంతో నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాల్సిందేనని లేనిచో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బిల్ కలెక్టర్ వద్ద ఉన్న వందమంది బకాయిదారుల వెంటపడి పన్నులు సేకరించాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన వడ్డీపై 90శాతం రాయితీపై ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్యంగా బకాయిదారుల నుంచి పన్నులు వసూలు చేయాలన్నారు. ఆదాయాల వారిగా కాకుండా అసెస్మెంట్ల వారిగా వసూళ్ల జరపాలని, బిల్ కలెక్టర్లు వారికి కేటాయించిన పరిధిలో ఉదయం వేళలో క్షేత్రస్థాయిలో గృహాలు, వాణిజ్యేతర పన్నువసూలు లక్ష్యంగా ఉదయం 11తరువాత కమర్షియల్ వసూలు, 3గంటల తరువాత బడా బకాయిదారులపైన దృష్టిసారించి పన్ను వసూళ్ల చేయాలని ఈసందర్భంగా కమిషనర్ అన్నారు. ప్రతీరోజు రెవెన్యూ అధికారి, ఇన్స్పెక్టర్లు పన్నుల ప్రగతిని నివేదించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డితోపాటు ఆర్ఓలు ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 20 (ప్రభాతవార్త) :

కేయూలోని ఎస్డీఎల్సీ జాఫర్ నిజాం సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ 51వ మహాసభను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్. మూర్తి మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్ లేని ఎన్ఈపి-2020ని రద్దుచేయాలని విద్యాసంస్థల్లో మతాన్ని జొప్పించడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, బడా పెట్టుబడిదారి కంపెనీలకు జీతగాళ్లుగా తయారుచేసే విద్యావిధాన రద్దుకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని అలాగే పూర్తిగా కేంద్ర విషకౌగిలిలోకి విద్యా వ్యవస్థను ఇముడుచుకునే విధంగా బీజేపీ తయారు చేసిందని ఆరోపించారు. ఎన్ఈపీని రద్దు చేసేంత వరకు విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం 17మందితో నూతన కేయూ ఎస్ఎఫ్ఐ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి ప్రకటించారు. నూతనంగా ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్షులుగా సాయికిరణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా పరిమిల, అరుణ్, సహాయ కార్యదర్శిగా అనూష, జస్వంత్ ట్రెజరర్గా అభిరామ్ కమిటీ సభ్యులుగా వరుణ్తేజ్ సాయిప్రసన్న, సందీప్, తేజస్విని, సాయి తేజ పవన్లను ఎన్నుకున్నారు. అనంతరం మహాసభ నూతనంగా ఎన్నికైన కమిటీ తీర్మానాలను చేసింది. అనంతరం నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, కాంట్రాక్టు లెక్చరర్లు లోతు శ్రీధర్కుమార్, వివిధ డిపార్మెంట్ల విద్యార్థులు, యూనివర్శిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వాణివిద్యానికేతన్ స్కూల్ను సీజ్ చేయాలి

**-వామపక్ష విద్యార్థి సంఘాలు**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వాణివిద్యానికేతన్ స్కూల్ను సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆర్జేడీ కార్యాలయంలో సూపరిండెంట్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ఆర్ఎస్ తోట ప్రాంతంలోని వాణివిద్యానికేతన్లో నాలుగో తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిఫై టీచర్, ఒక బ్రాంచ్కి మాత్రమే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ ప్రభుత్వాన్ని మరో పక్క తల్లిదండ్రులను మోసం చేస్తూ స్కూల్ నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకొని పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల రాజేందర్కు ఆత్మీయ సన్మానోత్సవం: టీఎన్జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:

కాకతీయ మెడికల్ కాలేజీ సిబ్బంది, కేఎంసి టీఎన్జీవోస్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండవ సారి హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షునిగా ఆకుల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్లో ఆత్మీయ సన్మానోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సన్మానానికి ముఖ్య అతిథులుగా కెఎంసి ప్రిన్సిపాల్ మోహన్దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ మోహన్దాస్ మాట్లాడుతూ ఆకుల రాజేందర్ రెండవ సారి ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నారని పేర్కొంటూ జిల్లాలోని ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొంటూ వారికి అభినందనలు తెలియజేశారు. వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ రెండవసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆకుల రాజేందర్కు వరంగల్ జిల్లా అధ్యక్షుల పక్షాన



అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తనను రెండవ సారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసుకున్నందుకు జిల్లా టీఎన్జీవో ప్రాథమిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యంగా తన యొక్క ఉద్యోగ ప్రస్థానంలో, యూనియన్ ప్రస్థానంలో కెయంసి ఉద్యోగుల యొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనదని పేర్కొంటూ ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అనునిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. సమావేశం అనంతరం కేఎంసీ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నేతలు, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామకృష్ణ, వారి కార్యవర్గము, ఎంజీఎం సిబ్బంది, రీజినల్ఐ హాస్పిటల్ సిబ్బంది, సీకేఎం హాస్పిటల్ సిబ్బంది, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సిబ్బంది తదితరులు ఆకుల రాజేందర్ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు మోయిజ్, జిల్లా అధ్యక్షులు రాజేష్ఖన్నా, జాయింట్ సెక్రటరి పావని, మహబూబ్, మల్లేషం, ఐనవోలు, యూనిట్ కార్యదర్శి నవీన్, కేఎంసి ఫోరమ్ అధ్యక్షులు సురేందర్, కార్యదర్శి వహాబ్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎడి యాదగిరి, జిల్లా కార్యదర్శి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, లక్ష్మిప్రసాద్, జిల్లా నాయకులు రాజమౌళి, గౌతమ్, రామాంజనేయులు, భరత్, ప్రవీణ్, పృథ్వీ, హమీద్, రమేష్, హమీద్, సుధాకర్, ప్రీతి, లక్ష్మిపద్మావతి, రియాజ్, రాజు, కేఎంసి సిబ్బంది పాల్గొని ఆకుల రాజేందర్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పరకాల, మార్చి 20, (ప్రభాతవార్త



ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని నాగారం, లక్ష్మీపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు తహసీల్దార్, ఏ.వి. భాస్కర్, సీఐ రవిరాజ్లతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎంతటివారైనా చర్యలు తప్పవని తెలిపారు. ఓటర్లకు అవసరమైన సదుపాయాలు ఉన్నయో లేదా అడిగి తెలుసుకున్నారు. వికలాంగ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా అవసరమైన ర్యాంపు లేకపోతే ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వెంకటాపూర్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



వెంకటాపూర్, మార్చి 20, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు ఫేర్‌వెల్ పార్టీని ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్క రోజు పాఠశాల నిర్వహణను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా ఉడుత అన్వేష్, మండల విద్యాశాఖ అధికారిగా ముక్కెర హర్షవర్ధన్ ఉపాధ్యాయులుగా బూస అక్షిత, పందిరి వర్షిక‌శ్రీ, తోట సాహితి, పుట్టపాక పావణి, కొత్తూరు పవిత్ర, బోడ కావ్య, భయ్య శ్రావణి, మాద్దుల హనిశ్రీ, అబ్బురవేని అఖిల, మిల్కూరి భరత్, బానోతు శంకాంత్, రామక్రిష్ణ రెడ్డి, ధనుష్ తదితరులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోలం రాధిక, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ్, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, ఐఈఆర్పీ గంగాధర్, సుకన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును రూపొందించుకోవాలి

ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదవి ఉత్తమ భవిష్యత్తును పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అన్నారు. మండల కేంద్రంలోని వెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పోలం రాధిక హాజరుకాగా విద్యార్థులు తాము ఎదుర్కొన్న అనుభవాలను తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, సభ్యురాలు ముక్కెర గౌరి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రవికుమార్ కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :**
మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ధారవత్ భద్రు నాయక్ బంధువు తేజావాత్ రవికుమార్ (35) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు. స్వర్గీయ రవికుమార్ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని, వారి దశదిన కర్మకు బుధవారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, జర్నలిస్టు బోడ అశోక్ లు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ధారవత్ బద్యా నాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, నాయకులు రాందాస్, మోహన్ సింగ్, అజ్మీర సంపత్ నాయక్, వినాయక్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హరు, భూక్య రాంకిషోర్ నాయక్, మినా, వీరన్న, లాల్ సింగ్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కాశిందేవిపేటలో రామాలయానికి బిఆర్ఎస్ జిల్లా

అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు రూ.1 లక్ష విరాళం



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో రామాలయానికి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు దేవాలయం కమిటీ సభ్యులకు రూ. 1 లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రామాలయ కమిటీ ఆయనతో పాటు గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దుగ్యాల సలేందర్ రావు, సంపత్ రావు, దేవేందర్ రావు, శ్రీనివాస్ రావుల తల్లి మరణించడంతో వారిని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి భర్త గండ్రకోట సుధీర్ యాదవ్, మాజీ ఎంపీపీ భూక్య మురళి, మాజీ సర్పంచ్ పాలెపు శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రామానుజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

చేయూతనందించిన బిఆర్ఎస్ నాయకులు

బిఆర్ఎస్ నాయకులు రూ.9500 లు అందజేత



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడిగోటి రామానుజన్ ఇటీవల గుండుపోటుతో మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు రూ. 9500 లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర రజిత సమ్మయ్య, పిన్నింటి రవీందర్ రెడ్డి, కంది యాదవ రెడ్డి, లింగాల రమణారెడ్డి, మునిగంటి నరేంద్రాచారి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దూదిపాల చంద్రారెడ్డి, నీలపూరి రమేష్, తడుక రాజు, బుక్క రాజు శ్రీనివాస్, మారపల్లి కమలాకర్, ఎండీ. అల్లిమియా, బుర్ర బిక్షపతి, పల్లకొండ భాస్కర్, బుర్ర రాజు, వడ్లాల మంజుష్, కొలిపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

**ఆత్మకూర్(ఎస్), 20మార్చి, ప్రభాతవార్త:**
సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెనుపాడు గ్రామానికి చెందిన యర్రగాని వెంకన్న అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి.హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.కాగా బుధవారం గ్రామంలో మృతుడు వెంకన్న మృతదేహాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సందర్శించి,నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.వృత్తిపై ఆధారపడి జీవించే గీత కార్మికుడైన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.నివాళులర్పించినవారిలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, అబ్బుగాని భిక్షం, తండ రమేష్, నోముల వెంకన్న, కట్ల వెంకన్న,మామిడి లింగయ్య,యర్రగాని నారాయణ,ఉయ్యాల మల్సూరు, యర్రగాని శ్రీను, పాండయ్య, యర్రగాని ఉపేందర్,లింగయ్య,సురభి సైదులు, ఎరుకల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి మండల కార్యదర్శిగా బిక్షపతి గౌడ్

ఒబిసి మోర్చా అధ్యక్షులుగా శ్రీహరి గౌడ్





**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు చంద్రగిరి బిక్షపతి గౌడ్‌ను మండల కార్యదర్శిగా ఇటీవల జరిగిన మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీహరి గౌడ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో పదవులు అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులు గాదం కుమార్‌కు, జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తా

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు

క్రీడాకారులకు గండ్రకోట ఫ్యామిలీ అండగా ఉంటుంది

ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ నిర్వహించిన యువజన విద్యార్థులకు, క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ లను బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, హైదరాబాద్ క్రికెట్ కమిటీ సభ్యులు కాకులమర్రి లక్ష్మణ్ రావు చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యువతను క్రికెట్ రంగంలో ప్రోత్సహించేందుకు చేపట్టిన ఇంత మంచి కార్యక్రమానికి తన మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని మానసికానందం ఇస్తుందని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఏదో ఒక ఆటను కనీసం గంట సేపైనా ఆడాలని సూచించారు. క్రీడల్లో ఆసక్తి కనబరిచే వారికి, ప్రధానంగా క్రికెట్ లో మంచిగా రాణించే వారికి ఎల్ల వేళల తోడుగా ఉంటానని తెలిపారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు, యువజనులకు క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తూ వారికి అండగా మా గండ్రకోట కుటుంబం అండగా ఉంటుందని అన్నారు. క్రికెట్‌లో ప్రతిభ ఉన్న వారిని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తోడ్పాడునందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ రావు, పాలెపు శ్రీనివాస్, క్రీడాకారులు, విద్యార్థులు, యువజనులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలకు శుభాకాంక్షలు తెలిపిన శీలం బ్రహ్మారెడ్డి

**కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త**
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాయల నాగేశ్వరరావుని బుధవారం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పార్టీ కార్యాలయం లో రాయ లను కలుసుకున్న బ్రహ్మారెడ్డి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ నేతకు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్



*కారేపలి, మార్చి 20, ప్రభాతవార్త :*

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడవల్లి సంతోష కు నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుగులోతు హర్ష నాయక్ ఓబీసీ సెల్ చైర్మన్ బోళ్ళ రమేష్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ బుధవారం క యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగుళోత్ హర్ష నాయక్, ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యే క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు ఎన్నికల సమయంలో యువకులను చైతన్య పరుస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్యర్యంలో పలు పలు కార్యక్రమాలు నిర్వహించి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు అన్నారు కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పరిపాలనలో ప్రజలకు మాట ఇచ్చిన విదంగా ప్రజలకు చేరువలో పరిపాలన తీసుకు వచ్చామన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీకి వెన్నంటి ఉంటూ ఎన్నో కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం విశేష కృషి చేశారన్నారు జిల్లా యూత్ అధ్యక్షులుగా యువతను చైతన్య పరచడంలో, యువతే భావితరాలకు భవిష్యత్తు అనే రీతిలో యువతను ఆకట్టుకొని కాంగ్రెస్ గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలనేరీతిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ఇదే రీతిలో జిల్లా యూత్ అధ్యక్షులు సంతోష్ కు కార్పొరేషన్ చైర్యన్ పదవిని కట్టబెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు బొల్ల రమేష్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సాయి కిరణ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్, లా వుడియా రాజకుమార్ రఘ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులకు కొండ గొర్రె బలి- అటవీ అధికారుల అదుపులో వేటగాడు

## - మరో ఇద్దరు ఉన్నారని చెప్పిన వేటగాడు - విచారణ చేస్తున్న అటవీ శాఖ అధికారులు

## - ఎఫ్ ఆర్ ఓ సిద్ధార్థ రెడ్డి





*కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :*

అడవిలో వేసిన ఉచ్చులకు కొండ గొర్రె బలైనట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి బుధవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని జైత్రం తండాకు చెందిన పడిగ అంజి మంగళవారం రాత్రి కారేపల్లి రేంజ్, చీమల పాడు సెక్షన్, చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లో అడవి జంతువుల కోసం ఉచ్చులు ఏర్పాటు చేయాగా, ఒక కొండ గొర్రె ఆ ఉచ్చులో పడి చనిపోయిందని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరుకు బుధవారం తాను అటవీ అధికారులతో కలసి వెళ్లి పడిగ అంజిని విచారించగా, అతడు ఉచ్చులు వేసినట్లు ఒప్పుకున్నాడని, అతని వద్ద రెండు కేజీల కొండ గొర్రె మాంసం దొరికిందని, దానిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా తనతో పాటు మరో ఇద్దరు ఉన్నారని, అయితే అది నిజమో కాదో విచారణ చేపట్టామని, ఒకవేళ ఎవరైనా ఉచ్చులు వేసి ఉంటే వారి పైన కూడా కేసు నమోదే చేస్తామనది తెలిపారు. పడిగ అంజి పై కేసు నమోదు చేయన్నుట్టు తెలిపారు. వివరాలు వెల్లడించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులు, అటవీ సంపద, అడవి జంతువుల సంరక్షణ అందరి బాధ్యత అని, అడవులలో ఎవరైనా కరెంటు గాని ఉచ్చులతో గాని అడవి జంతువులను వేటాడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చీమలపాడు సెక్షన్ ఆఫీసర్ వీరభద్రం, చీమలపాడు బీట్ ఆఫీసర్ మస్తాన్, రేలకాయలపల్లి బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ లీకేజ్ పైపులైను మరమ్మత్తులు




*కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో గల అంబేద్కర్ విగ్రహం సీసీ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తులు బుధవారం మిషన్ భగీరథ ఏ ఈ నరేందర్ పంచాయతీ కార్యదర్శి ఏకలక్ష్మి పర్యవేక్షణలో చేపట్టారు లీక్ అవుతున్న భగీరథ నీరు శీర్షికతో వార్త లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు మరమ్మతులు చర్యలు చేపట్టారు సీసీ రహదారి కింద పైప్ లైన్ ఉండటంతో డ్రిల్లింగ్ చేపట్టి లీకేజీ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పైప్ లైన్ కు సంబంధించి ఎక్కడ లీకేజీలు ఉన్నాయో వాటిని పూర్తిగా మరమ్మతులు చేపడతామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేరసవిలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సూరంపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*కొణిజర్ల,మార్చి 20,ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కొణిజర్లకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకులు, ఏఐసిసి ఎల్ఎండి కన్వీనర్ సూరంపల్లి రామారావు ఇటీవలే ఓ గుర్తుతెలియని వ్యక్తిచే కత్తిపోటుకు గురై హైదరాబాద్ ఏషియన్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో వైద్యశాలలో చికిత్స పొందుతున్న సూరంపల్లిని స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం పరామర్శించి ఆరోగ్యపరిస్థితి, వైద్యులు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని మెరుగైన వైద్యచికిత్స అందించాలని కోరారు.


ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం


# రేకులగూడెం దారిలో కంధకాలు

## రాత్రి గుట్టు చప్పుడు కాకుండా దారి ధ్వంసం

## ఆంధోళనకు దిగిన గుత్తికోయలు, రైతులు





**మంగపేట మార్చి20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురం శివారులో రేకులగూడెంకు వెళ్ళే దారిలో మంగపేట అటవీశాఖ అధికారులు గత 50సంవత్సరాలుగా నడిచే దారిలో జేసిబీతో రాత్రి వేళ గుట్టుప్పుడు కాకుండా కందఖాలు తీశారు. దీనిని చూసిన గుత్తికోయలు, రైతులు బుధవారం ఉదయం ఆంధోళనకు దిగారు.

రేకులగూడెంకు వెళ్ళే దారిని ఎందుకు ధ్వంసం చేశారని అయినా రాత్రి పూట ఎందుకు గొయ్యిలు తీయాల్సి వచ్చి ందని రేకులగూడెం గ్రామస్తులు, రైతులు అటవీశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఒక్క దారిలో కందఖాలు తీసిన సమయంలో ఒక్క దారి ఉంటుందని చెప్పారు. నేడు ఎవరూ లేకుండా చూసి రాత్రి పూట జేసీబీతో కందఖాలు తీయడంతో ఆగ్రామానికి రాకపోకలు ఏవిధంగా ఉంటాయని అక్కడ వ్యవసాయం చేశాము అక్కడ పండిన పంటలను ఏవిధంగా కమలాపురం తీసుకు రావాలని ఆగ్రామస్తులు రైతులు ప్రశిస్తున్నారు. అధికారులు స్పందించక పోతే అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరిస్తున్నారు. అటవీశాఖ అధికారులు తీసిన కంధకాల్లో దిగి ఆంధోళన నిర్వహించారు.

## సోషల్ మీడియాలో వస్తున్న అవిశ్వాసం పుకార్లే

## - సొసైటీ చైర్మన్ దుగ్గినేని

*కారేపల్లి, మార్చి 20,, ప్రభాతవార్త :*



కారేపల్లి మండలం కారేపల్లిలోని విశాల పరపతి సహకార సంఘం సొసైటీ చైర్యన్ దుగ్గినేని శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం అని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కేవలం పుకారు మాత్రమేనని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం అంటూ పుకార్లు షికార్లు కొడుతుండడంతో చైర్యన్ దుగ్గినేని శ్రీనివాసరావు స్పందించి ,కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 13 మంది సొసైటీ డైరెక్టర్లలో ఓ ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానం అని పుకార్లు పుట్టించడం సరైంది కాదన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీలో సేవలందిస్తున్న తనపై కొంతమంది కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని 11 మంది డైరెక్టర్లలో ఎవరూ అవిశ్వాస తీర్మానానాకి అనుకూలంగా లేరన్నారు. పుకార్లు పుట్టించిన వారికి గుణపాఠం తప్పదన్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అనుచరుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అండగా ఉందని, మండలంలో ఎవరు కూడా ఇలాంటి చెడు ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ దుగ్గినేని పేర్కొన్నారు.

# సింగరేణి సీఎండీకి వినతి పత్రం సమర్పణ

*భూపాలపల్లి, మార్చి20, (ప్రభాతవార్త)*

భూనిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించని పక్షంలో కేటికే ఓసీపీ 02 పనులను నిరవధికంగా అడ్డుకుంటామని భూపాలపల్లి మండలం ఫక్కీర్‌గడ్డ, ఆకుదారివాడ నిర్వాసితులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ ఓసీపీ 02 బ్లాస్టింగ్ వలన దుమ్ము, ధూళీ వ్యాపించి శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని, అంతే కాకుండా బ్లాస్టింగ్‌తో ఇండ్లు పగిలి శిధిలావస్తకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వ్యాధుల బారిన పడి మరణిస్తున్నందున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, 10 రోజులలో తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలతో పాటు ఓసీపీ పనులను నిరవధికంగా అడ్డు కుంటామని ప్రకటించారు. ఈ విషయంలో స్పందించి సీఎండీ బలరాం సింగరేణి డైరెక్టర్స్, జీఎంలతో సమావేశం నిర్వహించి ప్రభావిత ప్రాంత నిర్వాసితుల సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసకుంటామని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్ర రాజయ్య, బుర్ర అనిల్, బుర్ర



నాగరాజు, బుర్ర రాజు, సెగ్గెం శంకర్, కోల రాజమల్లు, భీమనపల్లి మహేందర్, బుర్ర మనోజ్, విస్లావత్ హతిరాం, సీతానాయక్, యాకుబ్, ఆముదాల రాంచందర్, బాలయ్య, సతీష్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఖచ్చితంగా అమలుపరచాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను కఠినంగా అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ టీమ్‌ల నిర్వహణ తీరును కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎన్నికల విధులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై పూర్తిస్థాయిలో అవగాహన పొందితేనే కఠినంగా అమలుపరచ గలుగుతామన్నారు. ఫ్లయింగ్ సర్వేలేన్స్, స్టాటిస్టికల్ సర్వేలేన్స్, వీడియో సర్వైలెన్స్ బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు. ఒకరోజులో 24/7గా మూడు విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతీ ఫిర్యాదును స్వీకరించి రిజిష్టర్‌లో నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బు, మద్యం పంపిణీ అవుతున్నట్లు అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే వారిపై కఠినతరంగా వ్యవహరిస్తూ ఎఫ్ఐఆర్ బుక్ చేయాలన్నారు. ఎన్నికలలో ప్రతీ ఒక్కటి సూక్ష్మస్థాయిలో పరిశీలన జరగాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎలక్షన్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు, ఈడీ ఎం.దుర్గారావు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ బృందాల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*






ఎన్నికల నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులతో ఎస్పీ రానున్న లోక్‌సభ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అధికారులందరికీ పలు కీలక సూచనలు చేశారు. సమస్యాత్మక, సున్నితమైన పోలీంగ్ కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. కాళేశ్వరంలో అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుతో పాటు, నాలుగు అంతర్‌జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వాటిలో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి మౌళిక వసతులపై త్రాగునీరు. రాత్రి సమయాల్లో సిబ్బంది కనిపించేలా లైటింగ్, రోడ్డుపై వచ్చే వాహనదారులకు కనిపించేలా రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌పోస్టుల పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే సంఘ విద్రోహ వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండోవర్ చేయాలన్నారు. ఎటువంటి గొడవలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలన్నింటిని సంబంధిత స్టేషన్ల అధికారులు స్వయంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులందరికీ అవగాహన కల్పించారు. ఎటువంటి ఉల్లంఘనైనా సరే సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంటు ఎన్నికలను పారదర్శకంగా నిష్పక్షపాతంగా సమర్థవంతంగా ప్రశాంతంగా నిర్వర్తించేందుకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ(ఆపరేషన్) భుజంగరావు, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఎన్నికల గ్రీవెన్స్ సెల్‌ను పరిశీలన

**-జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 20 (ప్రభాతవార్త) :*

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం హన్మకొండ కూడా కార్యాలయాల సముదాయ భవనంలో గల జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్‌ను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా గ్రీవెన్స్ సెల్‌లోని స్ట్రాంగ్ రూమ్ రికార్డుల నిర్వహణ, పోలీస్‌బందోబస్తు జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్‌లో నిర్వహిస్తున్న రికార్డులను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల పారదర్శకంగా కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు పర్యవేక్షణలో స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, బంగారం తదితర వివరాలను పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలన్నారు. నిబద్ధతోపనిచేస్తూ ప్రతీరోజు గ్రీవెన్స్ లో స్వీకరించిన వాటిని నిబంధనల మేరకు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీటీఓ విజయసారథి, అసిస్టెంట్ రిజిస్టర్ సుమలత, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## కార్యకర్తలకు అండగా ఉంటా..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, మార్చి 20, (ప్రభాతవార్త)*



కార్యకర్తలకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని బిఆర్ఎస్ యూత్ నాయకులు వారణాసి అజయ్‌తో పాటు 20మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక మెజార్టీ వచ్చేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని అన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ఇప్పకాయల నరసయ్య, మైస భిక్షపతి, చిగురుమామిడి కుమారస్వామి, కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, గంజి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేయాలి

**-జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బి.కళావతిబాయి**


*మరిపెడ,మార్చి20,(ప్రభాతవార్త)*

వైద్య సిబ్బంది నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ దవాఖానాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బి.కళావతిబాయి అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక పిహెచ్‌సి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను, ఓపి రిజిస్టర్లు, ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఫార్మసి, లేబర్ రూమ్, వార్డుల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వైద్యసిబ్బందిపై పిర్యాదులు రాకుండా విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డియంహెచ్‌వో డాక్టర్ కళావతి 9సంవత్సరాలు విధులు నిర్వహించారని సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, సిహెచ్‌వో శాంతరాణి, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్‌వైజర్ కృష్ణ, సుధాకర్, సుదర్శన్, అప్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ, సరళ, సోమ్ము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

*కురవి,మార్చి20,(ప్రభాతవార్త)*

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో స్వామివారికి అమ్మవారికి పట్టువస్త్రాలను ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి సమర్పించి ఉత్సవ మూర్తులను వేదికపై ఆశీన్నులు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మదుపర్కం, భాషిక దారణ, మాంగళ్య ధారణ, తలంబ్రాలు వేద ఆశీర్వాదంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాసులు, పుణ్యమూర్తి, విజయ్‌కుమార్, అభిలాష్, విజయ్, రవితేజ, పుణ్యమూర్తి, శివుడు, ఆలయ ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, చిన్నం గణేష్, సంజీవరెడ్డి, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, భక్తులు పాల్గొన్నారు.



# మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌లో వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్‌లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో వీడియో విజువల్ మీడియాలతో సహ రాజకీయ ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తరువాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈసందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్‌మీడియాలో వచ్చేపోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా



నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా పౌర సంబంధాల అధికారి బండి పల్లవి, అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె.శ్రీనివాసరావు, ఎంసీఎంసీ బృందం సభ్యులు శ్రీధర్, కన్నవరశురాములు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలి

### -బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ప్రభాతవార్త-బాలసముద్రం: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధికి అండగా నిలుస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో బిజెపికి ప్రజలు ఓటు వేసి ఫిర్‌ఎక్‌బార్ మోడీ సర్కార్‌కి మద్దతుగా నిలవాలని బిజెపి నాయకులు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఐనవోలు మండలం లోని ఒంటిమామిడిపల్లి, ఐనవోలు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని దర్మారావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి



దర్మారావు, ఆరూరి రమేష్ బిజెపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెండ్లి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి కొట్టం రాజు, మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరు వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట మాజీ వార్డు సభ్యులు పత్తి సుభాష్, 14వ డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు, జైపాల్, గూడ రాజిరెడ్డి, గోనె రాజు, పెంతల అశోక్, పెండ్లి ప్రశాంత్, ప్రవీణ్, నర్సింహ, రాంగోపాల్‌వర్మ, నాగరాజు, అగరెడ్డి, మోహన్, రాజేశ్, సునీల్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురు మూర్తి, శివకుమార్, రావు అమరేందర్‌రెడ్డి, పార్ల మెంట్ కన్వీనర్ తాల్లపల్లి కుమారస్వామి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడేపెల్లి రాజేశ్వర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, బిజెపి నాయకులు చల్లా జైపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జలగం రంజిత్‌రావు, బొల్లెపల్లి మహేశ్వర్‌గౌడ్, వెంకట్‌రావు, రాంబాబు, జడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఐనవోలు, దేవస్థాన మాజీ చైర్మన్ జైపాల్‌యాదవ్, ఫ్యాక్స్ చైర్మన్ రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏకాంతంగౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్ షణ్ముకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకలను పరిరక్షించుకోవాలి



### -మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త-సుబేదారి: ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చూడడానికి చిన్న ప్రాణే అయినా, జీవవైవిధ్యంలో తన వంతు పాత్రను పోషిస్తున్న పిచ్చులు నగరాలు కాంక్రీట్ జంగిళ్ళగా మారడం మూలాన కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన విప్లవం వల్ల పెరుగుతున్న రేడియేషన్ వల్ల చిట్టి గువ్వలు బలవు తున్నా యన్నారు. అంతరిస్తున్న పక్షుల జాబితాలో ఉన్న పిచుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20వ తేదిని పిచ్చుల సంరక్షణ దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్నామని ఇదే స్పూర్తితో వరంగల్ వైల్డ్ లైఫ్ సొసైటి ఆధ్వర్యంలో పలు రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహి స్తున్నారని ఆ సంస్థ నిర్వాహకులైన శ్యామ్‌సుందర్, నాగేశ్వర్ రావులను అభినందించారు. పర్యావరణాన్ని తన శక్తిమేరకు కాపాడే పిచ్చులను రక్షించేందుకు పక్షిప్రేమి కులు నడుం బిగించాల్సి న పరిస్థితి వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ పిచ్చుకల దినోత్స వాన్ని పురస్కరించుకొని వాటి సంరక్షణ కోసం జీవఎఫ్‌టీపీ ఎన్ఈఎస్‌టీ అనే కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వేసవి కాలం రానున్న తరుణంలో చెట్లన్ని ఎండిపోయి పక్షులకు ఆవాసం, తాగునీరు కరువయి వేలాది పక్షులు మృత్యువాత పడుతున్నాయని కాబట్టి వాటిని సంరక్షించడం కోసం ప్రజలందరు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటి బాధ్యులు శ్యామ్‌సుందర్ శర్మ, నాగేశ్వర్‌రావు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# ప్రతీ ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి :

కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. వరంగల్ నగరంలోని ఫాదర్ కొలంబో మెడికల్ కళశాలలో స్వీప్ -2024ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, ఇప్పటికే ఓటుహక్కుపొందిన ప్రతీ ఒక్కరు ఓటును హక్కుగా వినియోగించుకోవాలన్నారు. 18ఏళ్ల నిండిన వారు విధిగా ఎపిక్ కార్డుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 13వ తేదీన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఓటర్లు ప్రలోభాలకు గురికావదన్నారు. ఎన్నికలకోసం అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే సీ-విజిల యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరగడానికి ప్రతీ ఒక్కరి సహకారం అవసరం అన్నారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులచేత పెద్దఎత్తున మానవహారం, ఎన్నికల ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మీ, కళాశాల డైరెక్టర్ తరుణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సంధ్యారాణి, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

# చిటకోడూరు రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్

### - డ్యాం మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి
### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ మండలం చిటకోడూరు రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డ్యాం యొక్క ఆయకట్టు, తాగునీరు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఆర్ఎస్ ఘన్‌పూర్, అశ్వరావుపల్లి మీదుగా చిటకోడూరు డ్యాంలోకి నీరు చేరుతుందని తెలిపారు. డ్యాంకు సంబంధించిన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రిజర్వాయర్‌కు చెందిన భూ సేకరణకు సంబంధించి 75ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో ఎస్ఆర్‌ఎస్పీ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్‌కు సంబంధించిన పంపింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఈ సుధీర్, ఈఈ మంగీలాల్, రవి, ఏఈ రాజేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్‌కు ఎమ్మెల్యే నాయిని పరామర్శ

ప్రభాతవార్త- బాలసముద్రం: కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి అసిస్టెంట్



ప్రొఫెసర్ ధరావత్ రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండ బాలసముద్రంలోని అవరింద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

# కార్పొరేషన్ కార్మికుడు దేవానంద్ మృతిపట్ల ఆర్థికచేయూత

వరంగల్ కార్పోరేషన్, మార్చి 20 ప్రభాతవార్త : కార్పొరేషన్ కార్మికుడు దేవానంద్ మృతిపట్ల ఆయన కుటుంబ సభ్యులను మహానగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లేల రాజేష్ కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి రూ.1.50లక్షలు, ములుగురు కలెక్టర్ ద్వారా రూ.1.50లక్షలు వచ్చే విధంగా చేస్తానని తెలిపారన్నారు. కార్మికుడి దహన సంస్కారాల నిమిత్తం కార్పోరేషన్ నుంచి రూ.10వేలు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లేల రాజేష్ రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజర్ మాదాసి సాంబయ్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు గొల్కొండ శ్రీను, శ్యామ్‌రాజ్, సంపత్‌రెడ్డి, వెంకన్న, ఓఎస్ జేఏసీ నాయకులు పుల్లరమేష్,జన్ను ప్రకాష్, పాశం రవి యాదవ్, ఏకు సుధాకర్, పి.రవి, కుమారస్వామి, కుమార్, శంకర్ పాల్గొన్నారు.

# జనగామ వార్త

## పెద్దికృష్ణమూర్తి గౌడ్‌కు మద్దతుగా ధర్నా, రాస్తారోకో..





**దేవరుప్పుల, మార్చి20 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా ఉండి కార్యకర్తలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ నిరంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన పెద్దికృష్ణమూర్తి గౌడ్‌ను అకారణంగా పదవి నుంచి తొలగించి నీర్మాల గ్రామానికి చెందిన జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఉన్న నల్ల శ్రీరాములును దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నియమించినందుకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ- సూర్యాపేట రహదారి చౌరస్తాలో పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు బైఠాయించి రాస్తారోకో తో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మహిళలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తక్షణమే పెద్దికృష్ణమూర్తి గౌడ్ పై తీసుకున్న అధ్యక్ష పదవి మార్పును వెంటనే విరమించుకోవాలని లేకుంటే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డికి పెద్దికృష్ణమూర్తి వర్గీయులు హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న మండల ఎస్ఐ చెన్నకేశవులు, సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలను నచ్చచెప్పి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత లోపాన్ని అధిగమించాలి

**బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త :** అంగన్‌వాడీలలో వందశాతం పౌష్టికాహారం తీసుకొని పిల్లలు, గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లోపాన్ని అధిగమించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో బ్రెయిన్ పెరుగుదల శారీరక అభివృద్ధి ఎలా జరుగుతోందని అందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు. అదేవిధంగా ఎండాకాలం కాబట్టి పిల్లల పౌష్టికాహారం మంచినీరు అంగన్‌వాడీ సెంటర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు పి.లక్ష్మీ, సిహెచ్.భాగ్య, ఆయాలు అంబవ్వ, యాదలక్ష్మీ పాల్గొన్నారు.



## యాగశాల ప్రవేశము తోరణ పతాక పూజ



**చిల్పూర్, మార్చి20 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం యాగశాల ప్రవేశము, ద్వార తోరణ, పతాకపూజ, ధ్వజారోహణ, గరుడ ముద్ద, బేరి పూజ, దేవత ఆహ్వానము, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ పూజలో కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, యాదవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ సభ్యులు అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించిన పోలీసులు



**పాలకుర్తి, మార్చి20 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పోలీసువారు అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగానే మండలకేంద్రంలో సీఆర్‌పీఎఫ్ ఫోర్స్, సర్కిల్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఏసీపీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలలో ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఎన్నికలలో పాల్గొనాలన్నారు. ఎనిననకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని పాలకుర్తి పోలీసు వారి తరుపున కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల ఎస్‌ఐలు సాయిప్రసన్నకుమార్, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

**బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త :** మండలంలోని కొన్నె రహదారి ఎల్లమ్మ ఆలయం వద్ద ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను బచ్చన్నపేట పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రం నుంచి పట్టిపల్లికి అదే గ్రామానికిచెందిన గుగులోతు శంకర్ టాటాసుమో వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఆరు క్వింటాళ్లపీడీఎస్ బియ్యం బస్తాలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఓటుపై అవగాహనా కార్యక్రమం

**కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త** నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి చింతల అన్వేష్, అకౌంట్స్ ప్రోగ్రాం అధికారి కమర్తపు భానుచందర్ ఆదేశాల మేరకు కోవెలా శ్రీ వెల్ఫేర్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కాసిన కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభా డిగ్రీ కళాశాల విద్యా సంస్థల అధినేత లక్కినేని ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. ప్రసాద్, కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు డిటి బాబ్జి ప్రసాద్, కోవెలాశ్రీ ప్రెసిడెంట్ కాశిన కిషోర్ కుమార్, కల్లూరు పిఈటి పి. వీర రాఘవయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు నమోదుకు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫోన్‌లో యాప్ ద్వారా ఓటర్ గైడ్ సెర్చ్ యువర్ నేమ్, ఇన్ ది ఓటర్ లిస్ట్, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో ఫారం 6బి, ఫారం 8, ఫారం 7 గురించి వివరించి ఆన్‌లైన్ ద్వారానే మీ ఓటు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ప్రతిభా డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 150 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటు ప్రతిజ్ఞ చేసి, ఓటు అవేర్నెస్ పోస్టర్‌ను ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన కోవెలశ్రీ యూత్ క్లబ్‌కు, పి. వీరరాఘవయ్య, త్రివేణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెంబర్తి చెక్‌పోస్టువద్ద పోలీసుల విస్తృత తనిఖీలు





**జనగామ టౌన్, మార్చి20 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా జనగామ మండలం పెంబర్తి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఏసీపీ దామోదర్‌రెడ్డి సమక్షంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం హైదరాబాద్-వరంగల్ హైవేపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టువద్ద వచ్చిపోయే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ, పోలీసుసిబ్బందితోపాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను ఘనంగా సన్మానించిన మండల అధికారులు



**దేవరుప్పుల, మార్చి20 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ బిరుదుతో సత్కరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా బుధవారం మొదటిసారిగా దేవరుప్పుల మండలకేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ చెన్నకేశవులు, ఉపతహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐలు ఆంధ్రయ్య, రాజు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నక్కవానిగూడెం మత్స్యశాఖ కమిటీ ఎన్నిక

**బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త :** మండలంలోని నక్కవానిగూడెం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని మంగళవారం సాయంత్రం ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అధికారిగా సీనియర్ ఇన్‌స్పెక్టర్ కోఆపరేటీవ్ డిపార్ట్‌మెంట్ సిహెచ్.స్వర్ణలత వ్యవహరించారు. సంఘం కొత్త అధ్యక్షులుగా పంబాల సిద్దులు, ఉపాధ్యక్షులుగా గొడుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పంబాల మల్లేశం, డైరెక్టర్లుగా యాదగిరి, శ్రీధర్, ప్రవీణ్, నాగరాజు, ప్రశాంత్‌లను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు సిద్దులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే నమ్మకంతో సంఘం బలోపేతానికి తనవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో పంబాల రాములు, నరేష్, నవీన్, గొడుగు రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధరణి వెబ్సైట్ సమస్యను వెంటనే పరిష్కరించాలి



*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*


గత రెండు రోజులుగా రైతుల వ్యవసాయంలో క్రయవిక్రయాలు జరగకుండా ధరణి వెబ్సైట్లో ఇబ్బంది కలగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వెంటనే ధరణి వెబ్సైట్ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటి తహసీల్దార్ మధుసూధన్కు వివిధ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ గత కొంత కాలంగా ధరణి వైబ్సైట్ ఆన్లైన్ ప్రారంభం కాకపోవడంతో పాటు తరుచూ సమస్యలు రావడంతో రైతన్నలు తాము కొనుగోలు అమ్మకాలు చేసే వ్యవసాయ భూముల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ధరణి వెబ్సైట్లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టి అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సురేష్, రాము, రాజేందర్, నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గీత కార్మికుడి కుటుంబానికి 25లక్షలు చెల్లించాలి

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని భోజర్వు గ్రామంలో తాటిచెట్టుపై నుంచి పడి చనిపోయిన దీకొండ నాగేశ్వర్రావుగౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 25లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంతుల రమేష్గౌడ్ డిమాండ్ చేశారు. బోజర్వు గ్రామంలో బుధవారం తాటిచెట్టుపై నుంచి పడి చనిపోయిన నాగేశ్వరరావు ప్రార్ధీవ దేహంపై రమేష్గౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం నాగేశ్వరావుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్యగౌడ్, దొమ్మటి పురుషోత్తంగౌడ్, కత్తిస్వామిగౌడ్, బండి రమేష్గౌడ్, బొడిగె సురేందర్గౌడ్, బుర్ర సుదర్శన్గౌడ్, బొడిగె వెంకట్గౌడ్, మేడి ప్రభాకర్గౌడ్, సుధాకర్గౌడ్, గండు రాజుగౌడ్, రామగోని రవిగౌడ్, మదూరి బుచ్చిరాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల విభాగంలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*



కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభోత్సవం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నిర్దేశిత పాఠ్యముషాలతో పాటు విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. వివిధ నైపుణ్యాలలో కమ్యూనికేషన్ స్కిల్ అనేవి చాలా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంటర్వ్యూలలో కమ్యూనికేషన్ స్కిల్స్ యొక్క ముఖ్య పాత్రను దృష్టిలో పెట్టుకొని కళాశాల ఆంగ్ల విభాగంలో సర్టిఫికేట్ కోర్సు అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్. ఏ.శ్రీనాథ్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్సు 30 గంటల కోర్సుగా తయారు చేశామని తెలుపుతూ ఇందులో కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించడానికి అవసరమయ్యే అన్ని అంశాలు నేర్చుకునే విధంగా ఉంటుందని తెలిపారు. కోర్సు సమర్ధవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్, కోర్సు సమన్వయకర్త డా.ఏ.శ్రీనాథ్, తోట రమేష్, డా.బి.విష్ణుకుమార్, డా.ఐ.శివనాగశ్రీను, యం.సమ్మయ్య, డా.జె.లకన్సింగ్, డా.బి.రమేష్, డా.జి.ప్రసూన, పి.త్యాగయ్య, యం.శైలజ, డా.వి.పూర్ణచందర్, డా.ఆర్.కుమారస్వామితో పాటు నాన్టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*

బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కల్వచర్ల రామాంజనేయులు తల్లి మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాల్గో వార్డు కౌన్సిలర్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, బిజెపి సీనియర్ నాయకుడు కూనమళ్ల పృధ్విరాజ్, కందగట్ల నాగరాజు, బిజెవైఎం టౌన్ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి ఠాగూర్ విజయ్సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ శ్రీను, బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్, కందికొండ ప్రభాకర్, బిజెపి నాయకులు నరేష్ పాల్గొన్నారు.



## బీరం గురువయ్య ఆశయాలను కొనసాగిస్తాం

*దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త*



ప్రజలందరు సు:ఖసంతోషాలతో జీవించే సమసమాజం కోసం జీవితాంతం పోరాడిన బీరం గురువయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఎం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ సొసైటి చైర్మన్ బీరం గురువయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీనివాస్రెడ్డి, వీరారెడ్డి, ప్రభాకర్రెడ్డి, అశోక్రెడ్డికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆశయ సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్, ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యుడు నమీండ్ల స్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాయకులు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, భాస్కర్రెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, కడియాల మనోహర్, కడియాల వీరాచారి, నల్లగొండ మొగిళి పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

*నెక్కొండ, మార్చి 20, ప్రభాతవార్త*

నెక్కొండ మోడల్ స్కూల్ దగ్గరలో నెక్కొండ పోలీస్స్టేషన్ ఎస్ఐ ఎం.మహేందర్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో 13-03, 19-03 తేదిల్లో తనిఖీలు చేయగా బోనాల సంతోష్కుమార్, నాగెల్లి అనుస్కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు వారి యొక్క వాహనాలను మధ్యం సేవించి నడుపుతూ రాగా వారిని చెక్ చేయగా అధిక మోతాదులో మధ్యం సేవించి ఉండటం వలన అతనిని నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాసు ఏ.వెంకటేశ్వర్లు ముందు సీడీవో పీసీ టి.రమేష్ హాజరు పరిచారు. వీరిద్దరికి రెండు రోజులు సాదారణ జైలు శిక్ష రూ.500 జరిమానా విధించారు. దారావత్ లింగాయ, పేరుమల్ల ఉపేందర్, సుంకరి సత్యనారాయణ, ఈసాలవాటి శివకుమార్, ఈ.మహేష్ అనువారికి 4800 విధించారు. కావున వాహన చోదకులు మధ్యం సేవించి వాహనాలు నడపకూడదు, తప్పని సరిగా సరి అయిన వాహన పత్రాలు కలిగి ఉండాలి. హెల్మెట్ ధరించాలన్నారు.

## డ్రైవర్కు రెండు రోజుల జైలు శిక్ష

*ఖానాపురం, మార్చి 20, ప్రభాతవార్త*

మధ్యం తాగి నిర్లక్ష్యంగా లారీ నడిపినందుకు డ్రైవర్కు రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానను విధించినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. మండల కేంద్రంలో ఇటీవల మధ్యం తాగి నిర్లక్ష్యంగా అతి వేగంతో మట్టిలారి నడుపుతున్న పోచయ్యను పోలీసులు డ్రంక్ అండ్డ్రైవ్ కేసు నిర్వహించారు. డ్రైవర్ మధ్యం మత్తులో ఉండటం గమనించి డ్రైవర్ కోర్టులో హాజరు పరుచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు రెండు రోజుల జైలు శిక్షతో పాటు 1500 జరిమానను విధించినట్లు తెలిపారు. ఎవరైనా కానీ మధ్యం మత్తులో వాహనాలు నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## మెపా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవిముదిరాజ్ నియామకం

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*



ఇటీవల హైదరాబాద్లో జరిగిన మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు చిరంజీవి ముదిరాజ్ను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్కి రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్కుమార్, గౌరవ అధ్యక్షులు డా.బి.జగన్మోహన్ముదిరాజ్లు నియామకపత్రం చిరంజీవికి అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవికి ముదిరాజ్ పెద్దలు, ఆయన అభిమానులు కులాలకు సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళతానని, రిజర్వేషన్ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## పలు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బుదవారం పోషణ పక్వాడ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని తిమ్మరాయినిపహాడ్ సెక్టార్ పరిధిలోని ఎల్లాయిగూడెం, కందిగడ్డతండా, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు, చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం యొక్క ప్రత్యేకతపై అవగాహన కల్పించారు. బాల్యం నుంచే పిల్లల ఆరోగ్యం, పోషణపై దృష్టిపెట్టాలన్నారు. తగినంత పౌష్టికాహారం అందిస్తేనే చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలకు జడ్పీటీసీ కృషి

చిట్యాల, మార్చి 20, ప్రభాతవార్త



మండలంలోని చైన్‌పాక గ్రామానికి మంజూరైన డబుల్‌బెడ్ రూం నిర్మాణాలకు జడ్పీటీసీ గొర్రె సాగర్ ప్రత్యేక కృషి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఇండ్ల నిర్మాణాలను పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ..మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హయంలో డబుల్‌బెడ్ రూం గృహాలు మంజూరైనట్లు చెప్పారు. ప్రస్తుత ధరలు పెరిగిన దృష్ట్యా లబ్దిదారులు అదనంగా కొన్ని డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని గుత్తేదారు తెలిపినట్లు చెప్పారు. ఇందుకోసం జడ్పీటీసీ సాగర్ గుత్తేదారుతో మాట్లాడి పనులను ప్రారంభింపచేశాడని చెప్పారు. ఈసందర్భంగా గొర్రె సాగర్ మాట్లాడుతూ..తనను రాజకీయంగా అడ్డుకునేందుకు కొంతమంది గిట్టని వారు తనపై అసత్యపు ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వారి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సురేష్ బాబు, మైపాల్ రెడ్డి, కర్రె అశోక్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్తిపన్నులు చెల్లించి మున్సిపాలిటి అభివృద్దికి సహకరించాలి

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు తమకున్న ఆస్తిపన్నులను పూర్తిగా చెల్లించి అభివృద్దికి సహకరించాలని చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. మున్సిపాలిటి పరిధిలో మొండి బకాయి దారులు ప్రభుత్వం అందించిన 90శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకొని మిగిలిన బకాయిలను చెల్లించాలని కోరారు. మున్సిపాలిటి అభివృద్దితో పాటు పనిచేస్తున్న కార్మికులకు సిబ్బందికి నెల నెల వెతనాలను చెల్లిస్తూ, మున్సిపాలిటిలో ఇతరత్రా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని కోరారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జెడ్పి సీఈవో విజయలక్ష్మి**

చిట్యాల, మార్చి 20, ప్రభాతవార్త



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జెడ్పి సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు.మండలంలోని జూకల్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి సీఈవో విజయలక్ష్మి, డి డబ్ల్యుఓ నాగేశ్వరరావు, తాసిల్దార్ ఖాజా మొహియోద్దిన్, ఎంపీడీవో రామయ్య లు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్బిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. అలాగే పంచ సూత్రాలైన హ్యాండ్ వాష్, శానిటేషన్, రక్తహీనత నివారణ, డయేరియా లాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం గర్బిణీలకు సీమంతాలు, ఆరుగురు పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పగడాల

పరకాల, మార్చి 20, ప్రభాతవార్త

బిజెపి మాజీ ఎమ్మెల్యే,ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు శుభకాంక్షలు తెలిపారు.బుధవారం శామిరిపెటలోని ఆయన నివాసంలో నియోజకవర్గ నాయకులతో కలిసి ఈటలకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాళిప్రసాద్‌రావు మాట్లాడుతూ జనం కోసం పుట్టిన నేత ఈటల రాజేందర్ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడతారని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

# గోల్లోని కుంటలో అక్రమంగా మట్టి తరలింపు

**-ధ్వంసమైన త్రాగునీటి బోరు**

**-నీటి సరఫరా నిలిచిపోయి తండా ప్రజల ఇక్కట్లు**

**-అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని తండావాసుల డిమాండ్**

**-పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణ**

మరిపెడ,మార్చి20,ప్రభాతవార్త



మున్సిపాలిటి కేంద్రంలోని చోక్లతండా శివారు గొల్లోని కుంటలో బుధవారం కొందరు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. దీంతో చొక్లాతండా ప్రజలకు సరఫరా అయ్యే బోరు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ విషయాన్ని పలుమార్లు సబందిత అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. బాధిత తండా వాసుల కథనం ప్రకారం.. మున్సిపాలిటిలోని రెండవ వార్డు చోక్లతండా ప్రజలు త్రాగునీటి సౌకర్యం కొరకు తండా శివారులోని గుల్లోని కుంటలో గత ప్రభుత్వ హయాంలో బోరు మోటారు ఏర్పాటు చేయడం జరిగింది. వేసవిలో అక్కడి నుండి తండాకు పైపుల ద్వారా నీటి సరఫరా అవుతుంది. ఈ క్రమంలో మున్సిపాలిటి కేంద్రంలోని బొడ అమృత లకు చెందిన ఒ వ్యక్తి తన జెసిబిని ఉపయోగించి రాత్రికి రాత్రే వందల ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించాడు. దీంతో తండాకు సరఫరా అయ్యే బోరుమోటారు సైపన్ పూర్తిగా పైకి తేలి పూర్తిగా ధ్వంసం అయింది. ప్రస్తుతం వేసవికాలం సంభవించడంతో మిషన్ భగీరథ నీటి సరఫరా ఇబ్బందిగా మారింది. ఇటు బోరుమోటారు ద్వసం కావడంతో పాటు అటు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో తండాప్రజలు త్రాగునీటికి తహతహలాడుతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని తండావాసులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి బోరు మోటారు సైపన్ ద్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని తండా ప్రజలకు త్రాగునీరు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని చోక్లతండాకు చెందిన బానోత్ నరేష్, కిషన్, సుందర్, పాండు, కీమా, బోడ కస్న, వీరన్న, రాములు కోరుతున్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

# సెగ్మెంట్‌కు రూ.10కోట్లు

**-పరకాలకు నిధులేవి?**

**-లోతట్టు ప్రాంతాల అభివృద్ది ఏది?**

ప్రభాతవార్త-పరకాల:

పరకాలలో పదేళ్లుగా అభివృద్ధి కుంటుపడింది.నూతనంగా ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్లు కేటాయించింది.అయినా పరకాల పట్టణంలో పైసా పని కూడా చేపట్టకపోవడం గమనార్హం.పరకాల పురపాలక సంఘం పరిధిలోని 22 కౌన్సిలర్ స్థానాలలో పదెండ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం పట్ల స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్లు కేటాయించడం హర్షణీయమైన పరకాల పట్టణంలో సైడు కాలువలకు,అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పరకాల ప్రాంతావాసులు విమర్శిస్తున్నారు.ప్రధానంగా లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీవాసులు గత కొన్నేళ్లుగా అవస్థలు పడుతున్నారు.గత పదేండ్లుగా పరిపాలన కొనసాగించిన పురపాలక వర్గీయులు పదవులకే అంకితమయ్యారు తప్ప అభివృద్ధి కార్యక్రమాల పైన తట్టేడు మట్టి పోసిన దాఖలాలు లేవని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పరకాల పురపాలక సంఘం పరిధిలో 22 కౌన్సిలర్ స్థానాలలో సైడ్ కాలువలు లేవు అంతర్గత రోడ్లు నిర్మాణంలో పురపాలక సంఘం గత పదేండ్లుగా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇంటి పన్నులు చెల్లించాలని బిట్లు కలెక్టర్లు వసూళ్ల కోసం పాటుపడుతున్నారే తప్ప సానిటరీ వ్యవస్థపై దృష్టి సారించకపోవడంతో పదేండ్లు పరిశుద్ధం పథకాలలో పడక వేసింది.



జయశంకర్ వార్త

# మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన కొక్కుల సదానందం ఇటివల మృతి చెందగా ఆదర్శ పద్మశాలీ సంఘం సుభాస్‌కాలనీ ఆద్వర్యంలో మృత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆదర్శ పద్మశాలీ సంఘం సభ్యుడు కొక్కుల సదానందం ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆదర్శ పద్మశాలీ సంఘం కార్యవర్గం కొక్కుల సదానందం కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అద్యక్షుడు గోరంట్ల విక్రమ్‌సేన, ఉపాద్యక్షుడు చీకటి తిరుపతి, గుండేటి రమేష్, కోశాదికారి కూచన కిషన్ ప్రసాద్, కౌట్ల అశోక్‌కుమార్, బూర్ల రమేష్, పాసికంటి శ్రీనివాస్, భీమనాదుని సత్యనారాయణ పాల్గోన్నారు.

# 21న నూతన సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త



ఈనెల 21న గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో క్రోది నామ నూతన సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య తెలిపారు. నూతన సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం సంఘం రాష్ట్ర అద్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆద్వర్యంలో నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర్ వేణుగోపాల్‌రావు, దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు, సెక్రటరీ శైలజ రామయ్యర్, అర్చక సంఘం నాయకులు హజరు అవుతున్నట్లు వెల్లడించారు. ఈనెల 21న నిర్వహించే పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేయటం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అర్చకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# పశువులకు గాలికుంటు టీకాలను వేయించాలి

**- జిల్లా పశు వైద్యాధికారి శ్రీదేవి**

రేగొండ, మార్చి 20, ప్రభాతవార్త

పశువులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటు టీకాలను వేయించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ టి. శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పశు వైద్యాధికారి మైథిలి ఆధ్వర్యంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో 100 వరకు తెల్ల పశువులకు, 150 వరకు నల్లజాతి పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 1200 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ గాలికుంటు టీకాల కార్యక్రమం ఈ నెల 14 వరకు కొనసాగనున్నట్లు మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. వి ఏ కవిత, లక్షణ్, కిషన్ గోపాలమిత్ర తదితరులు పాల్గొన్నారు.



# పశువుల సంత వేలం

మహబూబాబాద్,మార్చి20,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి కార్యాలయంలో బుధవారం పశువుల సంత వేలాన్ని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఓపెన్, సీల్ పద్ధతిలో నిర్వహించారు. ఈ వేలంపాటలో నలుగురు సభ్యులు పాల్గొనగా వి.శ్రీధర్ రెడ్డి ఓపెన్ పద్ధతిలో 15.60లక్షలు, సీల్ పద్ధతిలో 18.51లక్షలు కాగా హరిష్‌రెడ్డి ఓపెన్‌లో 14లక్షలకు పాడగా సీల్ పద్ధతిలో 19.80లక్షలకు పాడారు. వి.కుమారస్వామి ఓపెన్‌లో 16లక్షలకు పాడగా సీల్ పద్ధతిలో 18.40లక్షలు పాడగా ఎ.రవీందర్ ఓపెన్‌లో 15లక్షలు పాడగా, సీల్ పద్ధతిలో 19.50లక్షలకు పాడారు. అయితే గత సంవత్సరం అంగడి(పశువులసంత) వేలం రూ.19.60లక్షలకు



పోగా ఈ యేడాది హరిష్‌రెడ్డి సీల్ పద్ధతిలో 19.80లక్షలకు పాడి వేలం పాటను దక్కించుకున్నారు. కాగా చికెన్, మటన్, చేపలకు సంబందించిన వ్యర్ధాలను వేలం పాట నిర్వహించగా అభిలాష్ ఓపెన్ పద్ధతిలో 4.50లక్షలు, సీల్ పద్ధతిలో 16.55 వేల 200లకు పాడారు. ఎస్.ఆర్ ఎంటర్ ప్రైజెస్ ఓపెన్‌లో 9.50లక్షలు పాడగా సీల్ పద్ధతిలో 12లక్షల 12వేల 46లకు పాడారు. జి.నరేష్ 11.50లక్షలకు ఓపెన్‌లో పాడగా సీల్ పద్ధతిలో 18లక్షలకు పాడారు. మహేష్ 9.20లక్షలకు ఓపెన్‌లోపాడగా సీల్ పద్ధతిలో 11.20లక్షలకు పాడారు. కనకదుర్గ ట్రేడర్స్ ఓపెన్‌లో 8.20లక్షలకు పాడగా సీల్ పద్ధతిలో 6.36లక్షలకు పాడారు. లక్ష్మినారాయణ ఓపెన్‌లో 9.30లక్షలు కాగా సీల్‌లో 8లక్షలకు పాడారు. కాగా నరేష్ సీల్ పద్ధతిలో నరేష్ 18లక్షలకు పాడి పాటను గెల్చుకున్నారు. అదేవిధంగా ఈ నెల 23న కమేళాల టెండర్ పాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, శ్రీనివాస్, టెండరు దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఠాణునాయక్ 74వ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్‌నెహ్రూ సెంటర్,మార్చి20,ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోతు ఠాణునాయక్ 74వ వర్ధంతిని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఠానునాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్ననాయక్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్‌ముఖ్ గుండాలను, నిజాం రజాకారులను ఎదురించిన ధైర్యశాలి అని కొనియాడారు. ఆనాడే తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేశారన్నారు. అంతటి మహాయోధుడు ఠానునాయక్ చరిత్రను కళ్లకు అద్దినట్టుగా వీర తెలంగాణ సినిమాలో ఆర్.నారాయణమూర్తి చూపించారని ఇటీవల విడుదలైన రజాకర్ సినిమాలో ఠానునాయక్ చరిత్రను అసలు చూపకుండా అగ్రవర్ణ దర్శకుడు సత్యనారాయణ కుట్రపూరితంగా రజాకార్ సినిమాలో ఒక లంబాడి బిడ్డ చరిత్రను చూపకపోవడం సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఠానునాయక్ విగ్రహాన్ని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోర్‌కమిటీ సభ్యులు మోతిలాల్‌నాయక్, రాంబాబునాయక్, లకావత్ పద్మబాయి, మాలోతు సురేష్‌నాయక్, బాలునాయక్, వినోద్‌నాయక్, భూక్య స్రవంతిబాయి, పూజాబాయి, లక్ష్మిబాయి, బొడ దిలీప్, మాలునాయక్, బొడ సుమన్‌నాయక్, బానోత్ ప్రసాద్‌నాయక్, నరేందర్‌నాయక్, మనోహర్ చౌహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో బుదవారం స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించి తరగతి గదుల్లో పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్‌గా పిట్టల అణన్యశ్రీ, హెచ్‌ఎంగా హంస అక్షయ, డీఈవోగా సుశాంత్, ఎంఇవోగా సాయిజ్యోతిలు వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్ఎం గోదాదేవి, ఉపాధ్యాయులు శిరీష, గీత, సబిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాదులపై అవగాహన

- డాక్టర్ సుమతి

కురవి,మార్చి20,ప్రభాతవార్త



పిల్లలు పుట్టుకతో ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్ సుమతి అన్నారు. బుధవారం మండలంలోని కందికొండ గ్రామ సబ్‌సెంటర్ కేంద్రంలో ఏర్పాటు చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు పుట్టుకతో గ్రహణమొర్రి, దృష్టిలోపం, వంకర కాళ్లు, డౌన్ సింగ్రోమ్, గుండెసంబందిత వ్యాదులు, వినికిడి లోపం, రెటినో పతి లాంటి లోపాల గురించి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల్లో పుట్టుకతో లోపాలు వచ్చిన వారిని గుర్తించగా అందులో గుండె సంబందిత వ్యాది, గ్రహణమొర్రి, రెటినోపతి కేసులను గుర్తించి వారిని డిఈఐసికి రిఫర్‌చేసి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందేవిధంగా కృషిచేస్తామన్నారు. లోపాలను గుర్తించడంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదన్నారు. అంగన్వాడి టీచర్లు, ఏఎన్ంలు, ఆశాలు గ్రామంలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్మసిస్ట్ సౌమ్యకుమారి, ఏఎన్ఎం శంకరి లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమతూల్య ఆహారంతోనే పిల్లల ఆరోగ్యానికి భరోసా

మరిపెడ,మార్చి20,ప్రభాతవార్త



సమతూల్య ఆహారంతోనే పిల్లల ఆరోగ్యానికి సంపూర్ణంగా ఆరోగ్య భద్రత కలుగుతుందని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని ఓసి అంగన్వాడి కేంద్రం, బిసి1,2, ఎస్.సి 1,2, చోక్లతండా, అంగన్వాడి సెంటర్‌లలో పోషణ పక్వాడ కర్యాక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతోనే సాధ్యమన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని స్వీకరించడం వల్లనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పోషక విలువలు అధికంగా ఉండే పాలు, గ్రుడ్లు, పప్పుదినసులు, తాజా ఆకుకూరలు, పండ్లు తదితర వాటిని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్‌లు ముదిరెడ్డి శ్రీలత, పద్మ, శాహేద, పుష్ప, సునిత, పుల్లమ్మ, హెల్పర్లు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గ్రామ ఆలయాల అభివృద్ధికి 5లక్షల విరాళం

-గోపాలపురం గ్రామవాసి ఎన్‌ఆర్‌ఐ సత్యనారాయణ

గార్ల, మార్చి20 ప్రభాతవార్త:



పుట్టిన గడ్డ గ్రామం, దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా 5లక్షల రూపాయలు విరాళంగా అందించి ఖండాంతరాలు దాటిన, పుట్టిన ఊరు, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువరాదనే నానుడిని నిజంచేసి చూపిన మండల పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన బత్తుల నరసయ్య, అనసూర్యమ్మ దంపతుల కుమారు బత్తుల సత్యనారాయణ. గోపాలపురం గ్రామంలో ఈనెల27న గ్రామంలో బొడ్రాయి పున:ప్రతిష్ట, ధ్వజస్థంబం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్బంగా గ్రామంలోని ఆంజనేయస్వామి, తిరుపతమ్మ తల్లి, మత్యాలమ్మ తల్లి ఆలయం చుట్టు ప్రహరీగోడ, ఆలయాల అభివృద్ధి, ధ్వజసంభం ప్రతిష్ట,లకు 5లక్షల రూపాయలు విరాళంగా అందజేసినట్లు గ్రామఅభివృద్ధి కమిటి తెలిపారు. గతంలో కూడ పలుమార్లు గ్రామఅభివృద్ధికి సహకారం అందించి పుట్టిన ఊరుమీద మమకారం చాటుకున్నారు. గ్రామఅభివృద్ధికి విరాళాల సేకరణలో సహకరిస్తున్న మాజి ఎంపిటిసి తెల్లబోయిన వెంకటరమణ, ఎన్‌ఆర్‌ఐ బత్తుల సత్యనారాయణ, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులుకు గ్రామకమిటి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజిఎంపిటిసి తెల్లబోయిన వెంకటరమణ, కుర్రి హనుమంతరావు, మట్టపల్లి వీరభద్రం, మాజిఉపసర్పంచ్ బొజ్జ.ఉపేందర్, గుడిచుట్టు శంకర్, ఇమ్మడి గోవిందు, ఇమ్మడి శంకర్, గోళ్ళ గణేష్, జంగాల మహేష్, ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, జడశ్రీను, గోళ్ళ వెంకన్న, చిర్రశ్రీను, ఎర్రబోయిన ఉపేందర్, గ్రామపెద్దలు, ప్రజలు, తదితరులున్నారు.

## సంకా బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

మహబూబాబాద్,మార్చి20,ప్రభాతవార్త



పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న ఎంపి మాలోతు కవిత బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంపి వెంట పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌పాషా తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్

నెక్కొండ, మార్చి 20, ప్రభాతవార్త

నెక్కొండ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు నూతనంగా వచ్చిన సబ్‌ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) మహేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బి.వేణు, కోశాధికారి యం.వినోద్, గౌరవ సభ్యులు టి.వెంకటేశ్వర్లు, కే.రఘువీర్, కమిటీ సభ్యులు సతీష్, క్రాంతి, రాము, లింగ్, కిట్టు, మహేందర్, సురేష్ తదితరులు ఉన్నారు.



# తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్‌కు నెగ్గిన అవిశ్వాసం

*తిరుమలగిరి, మార్చి 20, (ప్రభాతవార్త):-*





తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజినిపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం తీర్మానం బుధవారం నెగ్గింది. ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్, ఆర్డీవో వేణు మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్ సభ్యులకు గాను 12 మంది సభ్యులు చైర్మన్ రజినిపై అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం నెగ్గింది. మున్సిపాలిటిలో 15 మంది సభ్యులకు టీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు బీజేపికి వెళ్ళిపోగా నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్ టీఆర్ఎస్‌కు చెందిన చైర్మన్, వైస్ చైర్మన్ మరో కౌన్సిలర్‌తో కలిపి ముగ్గురు తప్ప మిగిలిన టీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపి కౌన్సిలర్లు ఏకమై చైర్మన్ రజినిపై అవిశ్వాసం పెట్టారు. 12 మంది అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం ఈజీగా నెగ్గింది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వైస్ చైర్మన్ ఎస్ రఘునందన్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా చైర్మన్‌కు చేతులెత్తిన విధంగా 12 మంది కౌన్సిలర్లు రఘునందన్ రెడ్డిపై అవిశ్వాసానికి చేతులెత్తగా వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం కూడా నెగ్గింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా ఎమ్మెల్యే మందుల సామేలు కూడా హాజరైనారు. మున్సిపాలిటీలో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో వేణు మాధవరావు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

# బిజేపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

*తిరుమలగిరి, మార్చి 20, (ప్రభాతవార్త):-*



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపి అభ్యర్థిగా బరిలో ఉన్నాడని తనను గెలిపించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కోరారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే బీజేపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆ నెంబర్ ఇసుక మాట్లాడాలన్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకోస్తే ప్రజలకు కష్టాలు వచ్చాయని చాలా చోట్ల పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో తాను భువనగిరి పార్లమెంట్ ఎంపీగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్ మోదీ గారితో మాట్లాడి ఏర్పాటు చేశానని తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో పాల్గొన్నానని చెప్పారు. ఇసుక మాఫియాను ఎదిరించి బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చానని తెలిపారు. తుంగతుర్తి మల్లంపల్లి జాతీయ రహదారి తానే అభివృద్ధి చేశానని తెలిపారు. మరోసారి అవకాశంల ఇచ్చి గెలిపిస్తే ట్రిబుల్ ఆర్.ఎం.ఎం.టి.సి ఏర్పాటు చేసిస్తామని తెలిపారు. గతలంఠ సొంత ఖర్చులతో ఎల్ఐసి చేసి చనిపోయిన వారికి చేయూత అందించానని భువనగిరి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేంజ్ చూపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, రాష్ట్ర కౌన్సిల్ షల్ మెంబర్ దీన్ దయాల్, మేడబోయిన యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఐకమత్యంగా పోరాడాలి

## కొత్తపల్లి రేణుక పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

*తుంగతుర్తి, మార్చి 20 (ప్రభాతవార్త):*



దేశంలో మునుపెన్నడు లేని విధంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలనలో ఫాసిస్టు, మనువాద విధానాలు పెరిగిపోయి అమాయక ప్రజలు బలవుతున్నారని, దీనికి వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సభను బోయిని నాగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కాని విద్య, ఉపాధి, వేతనాలలో ఇలా అడుగడుగునా అన్నింటిలో స్త్రీలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో రాష్ట్రంలో మహిళలు దాడులకు, హత్యలకు బలవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల, శ్రమజీవుల ఆదాయం మాత్రం ఒక్క శాతానికి పడిపోయిందన్నారు. ఇది కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల ధరలు ఎప్పుడు లేనంతగా 30శాతం నుండి 50శాతం వరకు పెరిగాయన్నారు. దేశంలో మహిళలు, వివిధ వర్గాల, వృత్తుల ప్రజలు సమస్యల సుడిగుండంలో ఉంటే వికసిత భారత్, అచ్చేదిన్ అంటున్నారు. మోదీ పేదరికం, కరువుకు గురయ్యే ప్రజలు కేవలం 5శాతం మాత్రమే పేదరికంలో ఉన్నారని ఆయన పాలనకు కితాబు ఇచ్చుకుంటున్నారన్నారు. బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న విధానాలను గురించి ప్రజానీకం ఆలోచించకుండా, ప్రశ్నించకుండా అయోధ్య రామాలయాన్ని ఉపయోగించుకుంటున్నాడన్నారు. చిత్తం శివుడి మీద భక్తి చెప్పులు మీదన్న చందంగా ఉందన్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్టపై నిష్ట కంటే మోదీ మళ్లీ అధిష్టాన ప్రతిష్టే అధికార పీఠమెక్కే ప్రయత్నమే అయోధ్య అంతర్యం అని అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండే ప్రజల్లో కలహాలు సృష్టిస్తుంది బీజేపీ ప్రభుత్వం అన్నారు. మతం అనే మత్తుమందు వ్యాప్తి చేసి దేశ ప్రజానీకాన్ని మాయ చేస్తున్నారన్నారు. గత సంవత్సరం రైతాంగం చేసిన ఉద్యమానికి తలొగ్గిన మోదీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని మాట తప్పాడన్నారు. దీనితో రైతాంగం మలిదశ ఉద్యమానికి సిద్ధమయిందన్నారు. మోదీ మొండి వైఖరి అవలంభిస్తూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై లాఠీ తూటాలను ప్రయోగిస్తున్నారన్నారు. రైతులేనిదే రాజ్యం లేదన్నారు. మోదీ రోటి, బాటీ తినాలంటే అంబానీ, అదానీ కరెన్సీతో కడుపు నిండదన్నారు. మతోన్మాదంతో ప్రజలను విభజించి, పాలించే దుర్మార్గపు పాలనను ఎండగట్టాలన్నారు. మోదీ ప్రభుత్వమనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడుదామన్నారు. అందుకే మన హక్కులను లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం వచ్చే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కోణతం నర్మద, జీడీ అరుణ, గుండాల నీలమ్మ, పేర్ల మల్లమ్మ, కలమ్మ, బయ్య పద్మ, జలగం పద్మ, గంగ సోమక్క, భాగ్యమ్మ, మైన రాములమ్మ, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు మార్చి 20 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో బుధవారం సందర ్భంగా గణపతి సహస్ర నామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హోరతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి.

# పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

*పెద్దపూర, మార్చి 20 (ప్రభాతవార్త):*

జీవితంలో పదో తరగతి తొలిమెట్టు లాటిందని విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి మంచి గ్రేడ్ సాధించాలని పెద్దపూర జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తరి రాము సూచించారు. పాఠశాల విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు. పరీక్షకు ముందు ఒత్తిడి తగ్గ ించే పనులను చేయాలని తెలిపారు. ఇష్టపడే ఏదైనా చేయడం వల్ల మీరు ప్రశాంతంగా ఉండడానికి సహాయపడుతుందని అన్నారు. పరీక్ష హాల్‌కు వెళ్లే ముందు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని తెలిపారు. పరీక్షలు చదివిన విషయాలు గుర్తుకు తెచ్చుకుని మంచిగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

# మెడికల్ క్యాంపుకు మంచి స్పందన

## మెడికల్ ఆఫీసర్ ఉషారాణి

*కొండమల్లేపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):*



కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి మెడికల్ క్యాంపును నిర్వహించారు. గ్రామంలో జ్వరం, దగ్గు, జలుబు, పంటి నొప్పులు గల వారికి మలేరియా, డెంగ్యూ జ్వర పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు అందజేశారు. 100మంది క్యాంపుకు హాజరుకాగా అందులో అవసరమైన 35మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ జబ్బార్, సీహెచ్‌వో అన్నమ ్మ, హెచ్ఈవో హవీల్‌కుమార్, హెచ్ఎస్ రాణి, ఏఎన్ఎం తిరుపతమ్మ, స్వాతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషక పదార్థాలు అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

## సీడీపీవో ఉదయ

*కొండమల్లేపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):*

పోషక పదార్థాలు అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో ఉదయ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సెక్టార్ లెవల్‌లో పోషణ పక్షంలో భాగంగా బుధవారం సీడీపీవో ఉదయం పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు వందశాతం పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అదిగమించాలని ప్రభుత్వ పోషణ పక్షం కార ్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు సంవత్సరాల లోపు పిల్లల బ్రెయిన్ పెరుగుదల శారీరక అభివృద్ధి ఎలా జరుగుతుందని అ ందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా మాట్లాడుతూ ఎండకాలం కాబట్టి పిల్లల పౌష్టికాహారం మంచినీరు అంగన్‌వాడీ సెంటర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. కార్యదర్శులు గిరిజ, జయేందర్, సురేష్, కోటేష్, అంగన్‌వాడీ టీచర్స్, కోట్ల శోభ, జ్యోతి, మాణిక్యమ ్మ, వెంకటమ ్మ, సెక్టార్ పరిధిలోని టీచర్లు, ఆశావర్కర్ల సంఘ బృంద సభ్యులు, పాల్గొన్నారు.



# సంఘ ఆర్థిక పరిపుష్టి ప్రయత్నాలకు సహకరించాలి

## పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

పిఏసిఎస్‌ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేపట్టనున్న ప్రయత్నాలకు సభ్యులు, అధికారులు సహకరించాలని గూడూరు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డిలు విజ్ఞప్తి చేసారు. పిఎసిఎస్ కారా ్యలయంలో బుధవారం నిర్వహించిన సంఘ సభ్యుల సమా వేశంలో వారు మాట్లాడారు. సంఘ ఆర్థిక వనరులను మెరుగు పరిచే లక్ష్యంతో కొన్ని ప్రతిపాదనలను వారు సమావేశం ముందు ఉంచారు. ప్రస్తుత పిఏసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో రోడ్డువైపు షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను చేపడితే వాటి ద్వారా వచ్చే అద్దెల రూపంలో సంఘానికి ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. అదే విధంగా మరికొన్ని ప్రత్యామ్నాయ మార్గాలవైపు కూడా ధృష్టి సారిస్తున్న క్రమంలో అధికారులు సానుకూలంగా స్పందించి సహకరించాలని కోరారు. దీర్ఘకాలికంగా రూ.50వేల లోపు రుణ మొత్తాలను బాకి ఉన్న సభ్యులు వాటిని క్లియర్ చేసుకునేందుకు కొన్ని వెసులుబాట్లు కల్పించే దిశగా కూడా ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘ లావాదేవిల నివేదకను కూడా వివరించారు. 6937 మంది సభ్యులతో కొనసాగుతున్న ఈ సంఘంలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 130 మంది రైతులకు రూ.1.04 కోట్ల రుణాలు అందజేసినట్లు తెలిపారు. వీరితో కలిసి మొత్తం రుణాలు పొందిన సంఖ్య 1394కు చేరిందన్నారు. వ్యాపార పరంగా చూస్తే ఈ సంవత్సరం రూ.1,50 కోట్ల ఎరువుల వ్యాపారం చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబి, ఖరీఫ్ సీజన్లలో రూ.10.42 కోట్ల విలువ గల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా రూ.40 లక్షలు కమీషన్ రూపంలో సంఘానికి ఆదాయం సమకూరిందన్నారు. సంఘాన్ని ఆర్థిక పరంగా మరింత అభివృద్ధి చేసేందుకు సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎడ్ల రమేష్, గుండెబోయిన మల్లేష్, ఎస్‌కె యాకుబ్‌పాషా, తవ్వల జయపాల్, నలమాస యాకయ్య, తేజావత్ బాల్య, కత్తి కృష్ణ, దొనికి యాకాంబ్రం, డిసిసిబి మేనేజర్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో పోషక పక్షోత్సవం

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషక పక్షోత్స వ వేడుక నిర్వహించారు. ఈమేరకు జగన్నాయకులగూడెం జిపి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. చిన్నారులకు అన్న ప్రాశన వేడుక జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్లు భారతి, సరోజ, అనుష పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని సీతానాగారం, పడమటితండా గ్రామపంచాయతీల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఇదే విధంగా పోషణ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు విజయకుమారి, రాజేశ్వరి, పిఎ చైతన్య, అంగన్వాడీ టీచర్లు మంజుల, పిచ్చమ్మ, చంద్రమణి, ప్రమీల, నాగమణి, లక్ష్మీదేవి, పుల్లమ్మ, లక్ష్మి, కమల, శ్రీలత, రజిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ అగ్రనాయకత్వాన్ని కేసుల పాలు చేసే విధంగా పోలీసులు పెట్టిన పూసపెల్లి కేసును వెంటనే ఎత్తివేయాలని ఆ పార్టీ గూడూరు సబ్‌డివిజన్ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు కేసు ఎత్తివేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ రూపొందించిన వాల్‌పోస్టర్లను మండలంలోని బొద్దుగొండ గ్రామంలో బుధవారం వారు ఆవిష్కరించారు. పార్టీ అగ్రనాయకులపై రాజద్రోహం, అక్రమ ఆయుధాల చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసును మోపిన పోలీసులు అల్లిన కట్టు కథలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ప్రజాసంఘాలలో పూర్తిస్థాయి నాయకులుగా పని చేస్తున్న వారిని నిషేధిత పార్టీకి చెందిన వారుగా చూపడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలన కూడా బిజెపి, బిఆర్ఎస్ పాలన తరహాలోనే కొనసాగిస్తున్న విధానానికి సాక్ష్యంగా ఇలాంటి చర్యలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ కమిటి నాయకులు గజ్జి లింగన్న, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం, వాసం భద్రయ్య, ఫరీద్, నర్సయ, లక్ష్మణ్, రాములు, ప్రకాష్, రమేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల వేలం ద్వారా రూ.5.12 లక్షలు

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ చేసి ఉన్న వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.5.12 లక్షల ఆదాయం సమకూరినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం నిర్వహించిన బహిరంగవేలంలో 9 వాహనాలు అమ్ముడు పోయాయని తెలిపారు. వివిధ మండలాల నుండి తరలివచ్చిన పలువురు పాల్గొన్న ఈ బహిరంగవేలం ప్రక్రియ జిల్లా ఎక్సైజ్ అధికారి బి కిరణ్ సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేలం ప్రక్రియలో ఎస్ఐ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



# సీతానాగారం వాసికి కెపియు డాక్టరేట్

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన రాగిడి రణధీర్‌రెడ్డి రాజస్థాన్‌లోని కెరియర్ పాయింట్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాడు. ప్రస్తుతం బాలాజి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రణధీర్‌రెడ్డి కెరియర్ పాయింట్ యూనివర్సిటీలోని విద్యుత్ విభాగంలో పవర్ ఎలక్ట్రానిక్ సబ్జెక్ట్‌కు సంబంధించి 'ఇన్ అవర్ సాఫ్ట్ స్టిచి ్చంగ్ ఫుల్ బ్రిడ్జ్ డిసి టు డిసి కన్వర్టర్ యూజింగ్ పల్స్ మోడిలేషన్' కి సంబంధించిన రీసెర్చ్ విభాగంలో ఆయన ఈ పట్టా పొందారు. కాగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎస్ మణికందన్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించినట్లు రణధీర్‌రెడ్డి తెలిపారు. డాక్టరేట్ పొందిన రణధీర్‌రెడ్డిని పలువురు అభినందించారు.






# బేస్‌బాల్‌లో మోడల్ స్కూల్ బాలికల ప్రతిభ

*కేసముద్రం, మార్చి 20, ప్రభాతవార్త*



జాతీయస్థాయి జూనియర్స్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థినులు ధారావత్ అజంత, బానోతు శ్రావణిలు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కల్లూరి ప్రభాకర్‌రావు తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్‌లో వీరిద్దరు తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 21 నుండి పంజాబ్ రాష్ట్రంలో నిర్వహించే బేస్‌బాల్ జాతీయ పోటీల్లో పాలొ ్టంటారని తెలిపారు. ఈ బాల క్రీడాకారిణులను అసోసియేషన్ ప్రతినిధులు సంజీవరావు, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, పిడి పద్మావతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టిబి రూపాస్, పిఇటి లలితలు అభినందించారు.



# టిడిపి నాయకుడి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, మార్చి 20, ప్రభాతవార్త*

విలేజి కేసముద్రంకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, పార్టీ ఎస్సీ సెల్ పార్లమెంట్ సెగ్మెంట్ కార్యదర్శి బెజ్జం వెంకన ్న గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ఆయన పార్థీవ దేహాన్ని ఆ పార్టీ జిల్లా నాయకులు, మాలమహానాడు నాయకులు సందర్శించి ఘన నివాళులర్పించారు. వెంకన్న హఠాన్మరణం టిడిపికి, మాలమహానాడుకు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో టిడిపి పార్లమెంట్ సెగ్మెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పల్లి సుధాకర్‌లతో పాటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వై ఎల్లయ్య, సట్ల నర్సయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

# 4 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

*కొత్తగూడ మార్చి 20 ప్రభాతవార్త*

మండలంలోని గోపాలపురం క్రాస్‌రోడ్డువద్ద ఇద్దరు వ్యక్తులు రెండు ద్విచక్రవాహనాలపై అక్రమంగా తరలిస్తున్న 4 క్వింటాల రేషన్ బియ్యం బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. ఈ సందర్భంగా బియ్యం తరలింపుకు పాల్పడిన కొత్తగూడ మండలం చెరువుముందుతండా కు చెందిన బూక్య జూమ్లా చెన్నారావుపేట మండలం సూర్యపేటతండాకు చెందిన



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు నెలల్లో నీరందివ్వాలి

మొదటి పేజీ తరువాయి :

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెల కాలంలో పంప్ హౌస్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్, పంప్ హౌస్ మోటర్ల మరమత్తులు పూర్తి చేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచుటకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెండవ పంప్ హౌస్ వద్ద నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతం చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఉప కేంద్రం నిర్మాణంలో పనులు జాప్యం కావొద్దని, పనులు





నిరంతరాయంగా జరగాలని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి తీర ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ పనుల వల్ల 45 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు ద్వారా 13 చెరువులకు నీరు సరఫరా జరుగుతుందని, తద్వారా పంటలకు నీటి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా నీటి సరఫర జరుగు తుందన్నారు. అప్రోచ్ కెనాల్ పంప్ హౌస్ మరమత్తు పనులను పూర్తి చేసి ఎర్ర చెరువు, మందిరం చెరువు, కొత్తచెరువు, గారేపల్లి చెరువులను గోదావరి నీటితో నింపాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు, కాలువల నిర్మాణానికి కావలసిన భూ సేకరణ ప్రక్రియకు, అలాగే అవసరమేన నిధులు మంజూరుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల చెరువు, కొత్తచెరువు, మందిరం చెరువు, ఎర్ర చెరువులను, మహాదేవపూర్ వద్ద ఆగిపోయిన పైపు లైను పనులను పరిశీలించారు. భూగర్భం నుండి పైపు లైన్లు వేస్తున్నందున రక్షణగా హద్దులె ఎర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డిఈలు ఉపేందర్, సూర్య, పరశురాం, ఏఈలు విజయ కుమార్, వెంకన్న, తిరుపతి, ఎం.ఈ.ఐ.ఎల్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఎన్నికల కరపత్రాలు ప్రింట్ చేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,మార్చి 20,ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార కరపత్రాలు, ప్రచార సామాగ్రి ప్రింట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127-ఎ ప్రకారం కరపత్రాలు, గోపత్రికలు, పోస్టర్లు తదితర ప్రచురణల గురించి నిబంధనలు పాటించాలన్నారు. ప్రింట్ చేయబడిన ప్రతి కరపత్రాలపై, తప్పనిసరిగా ప్రచురణ కర్త పేరు, చిరునామ ఉండాలన్నారు. జిల్లాలో ముద్రించినట్లైతే జిల్లా కలెక్టర్‌కు డిక్లరేషన్ ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా సమర్పించాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టివారిపై 6నెలల జైలుశిక్ష, 2వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వార్తా పత్రికలలో సరోగేట్ ప్రచరణలు ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అనుకూలంగా వచ్చే వార్తాకథనాలు, సంపాదకీయాలు మొదలగు వాటిపై నిశిత పరిశీలన చేయుటకు భారత ఎన్నికల సంఘం సూచనలు జారీ చేయడం జరిగింది.



ఈ కమిటీ ప్రింట్ మీడియాలో స్థానిక వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, కరపత్రాలు, పోస్టర్లపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా అనగా రెడియో, ప్రైవేట్ ఎఫ్.ఎం, టీవి చానెళ్లు, కేబుల్ నెట్‌వర్క్, సోషల్ మీడియా వాటిపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్స్‌పెండేచర్ కమిటీ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జెడ్పి డిప్యూటి సీఈవో నర్మదా, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రింటర్స్ వీరభద్రాచారి, యాకుబ్‌రెడ్డి, రామకృష్ణ, నాగార్జున, రమేష్, రాజు, వి.ఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమనిబంధనలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకునే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెవిన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దీని ప్రకారంగా సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేస్తామన్నారు. సాధారణంగా మద్యం దుకాణాలకు ఎంత మద్యం కేటాయించబడుతుంది. ఈ ఎన్నికల సమయంలో ఎంత తీసుకుంటున్నారనే వివరాలను డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనుమానాస్పద నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలని, ఏక మొత్తంలో జరిగిన ఫోన్ పే, గూగుల్‌పే ఖాతాపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, డిఆర్‌వో వైవి.గణేష్, ట్రైనీ ఐపిఎస్ శుభం. నాగారాలే, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీఆర్డీవో, నాగ పద్మజ, జిల్లా ఖజానా శాఖ డిడి, రాజు, ఎక్సైజ్ సూపరిటెండ్, చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్, హనుమకొండ కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, తిరుమల్, కిషోర్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనుమానస్పద లావాదేవీలపై నిఘా పెట్టాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సార్వత్రిక ఎన్నికల వేళ.. బ్యాంకుల్లో అనుమానస్పద లావాదేవీలపై నిఘా పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రెండు నెలల్లో రూ.లక్షకు మించి జమ, విత్‌డ్రా చేసిన ఖాతాలు, ఒకే జిల్లాలో అనేక మందికి ఆన్‌లైన్ బదిలీ అయిన ఖాతాల వివరాలు సేకరించాలని సూచించింది. రూ.లక్షకు మించి జమా, డిపాజిట్ చేసిన అభ్యర్థి లేదా కుటుంబ సభ్యులు, పార్టీ ఖాతాల వివరాలు సేకరించాలని తెలిపారు. రూ. 10లక్షల జమ, డిపాజిట్ల వివరాలు ఐటీకి ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. బ్యాంకుల నుంచి జిల్లా ఎన్నికల అధికారులు సమాచారం తెప్పించుకోవాలని, అనుమానం ఉంటే వాటి వివరాలు ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ఇవ్వాలని తెలిపింది.

## ఇండోర్ స్టేడియం పనులను

# పరిశీలించిన అధనపు కలెక్టర్

మహబూబాబాద్,మార్చి20,ప్రభాతవార్త



జిల్లాలోని డోర్నకల్ మున్సిపాలిటి పరిధిలో పనులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టోప్పో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని యాదవ్ బజార్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణ ప్రతిపాదిత పనులు, డ్రైనేజి వాటర్ సిస్టం డ్రైన్లను, సానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం-డోర్నకల్ హైవే రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను తనిఖీ చేసి పోలీస్, చెక్‌పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. అధనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, సంబందిత సిబ్బంది ఉన్నారు.

## గురుకుల ప్రవేశాలకు ఆహ్వానం

నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో 6,7,8,9 తరగతుల్లో 2024-2025 విద్యాసంవత్సరములో మిగిలిన సీట్లకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నర్సంపేట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.కుమారస్వామి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షలకు హాజరుకావాల్సిన వారు ఈ నెల 23వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సూచించిన పరీక్షా కేంద్రాల్లో ఏప్రిల్ 21న ఆదివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# 'వర్ణం'తో..

## ప్రజల బాధలు వర్ణానాతీతం

మొదటి పేజీ తరువాయి :



నాలుగు జంక్షన్ మధ్యలో అక్రమ నిర్మాణం చేసి షాపింగ్‌మాల్ నిర్మించారు. అనుమతి పొందే సమయంలో ఇచ్చిన భవన నమూనాలకు.. చేపట్టిన నిర్మాణాలకు పొంతన కుదరడం లేదు. నిబంధనలు మేరకు సెట్‌బ్యాక్‌లు పాటించడం లేదు. రోడ్డు, డ్రైనేజీలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వాహనాలు నిలపడానికి స్థలం లేక రహదారులే పార్కింగ్ అడ్డాగా మారుతున్నాయి. ఇక్కడ ఉండే ప్రజలు పడుతున్న బాధలపై కథనం ప్రచురించడంతో పలు సంఘాలు వరంగల్ బల్దియా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బడా వ్యాపారికి కొమ్ముకాస్తున్న ప్రజాప్రతి నిధులు, బల్దియా అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు. లేనిచో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా సీపీ

# రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి :

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో హైకోర్టు సీజే ఆలోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఇటీవల తమిళిసైసౌందరరాజన్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో, ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తెలంగాణ బాధ్యతను అదనంగా అప్పగించారు.